PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక

విలేకరులు కావలెను.

నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ
పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న
నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు
నియోజకవర్గ ఇన్‌చార్జులు,
మండల విలేకరులు కావలెను

సంప్రదించవలసిన నెంబర్లు
8074596109, 9676747256

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా సంపుటి : 01 సంచిక: 113 06 గురువారం ఆగస్టు 2026 పేజీలు : 08 వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari



# పరామర్శ

## పొగాకు రైతులకు జగన్

మిగతా 2 లో

- రైతుల ఆత్మహత్యలు కనబడడం లేదా
- ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు
- చంద్రబాబు పాలనలో అన్ని వర్గాలు నష్టపోతున్నాయి
- దేవరపల్లి పర్యటనలో జగన్ ఘాటు విమర్శలు

కాకినాడ,ఆగస్ట్5(ప్రజా సీమ )

: ఏపీలో చంద్రబాబు పాలనలో విద్య, వైద్య, పారిశ్రామిక రంగాల్లో విధ్వంసం కనిపిస్తోందని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆరోపించారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు నమోదు చేసి, అరెస్టులకు పాల్పడుతున్నారని విమర్శించారు. రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రభుత్వానికి కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. గిట్టుబాటు ధర లేక పొగాకు రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని పేర్కొన్నారు. ...మిగతా 2 లో...



# విశాఖలో పివి సింధు స్పోర్ట్స్ అకాడమీ

## శంకుస్థాపన చేసిన మంత్రి నారా లోకేశ్

## ప్రపంచస్థాయి క్రీడాకారునలు తయారు చేయడమే లక్ష్యం

విశాఖపట్నం,ఆగస్ట్5(ప్రజా సీమ )

:ప్రపంచ స్థాయి క్రీడాకారులను ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు అకాడమీ తయారు చేస్తోందని ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ వ్యాఖ్యానించారు. యువత ముఖంలోనే దేశ భవిష్యత్తు దాగి ఉందని పేర్కొన్నారు. పీవీ సింధు అకాడమీ ద్వారా క్రీడాకారులు వారిలోని ప్రతిభను మరింత మెరుగుపరుచుకోవచ్చని సూచించారు. ఎలాంటి సదుపాయాలు లేని రోజుల్లోనే పట్టుదల, క్రమశిక్షణతో సింధు ఒలింపిక్స్ పలోవ ప్రాంతంలోని తోటగరువులో తలపెట్టిన పీవీ సింధు సెంటర్ ఫర్ స్పోర్ట్స్ ఎక్స్‌లెన్స్ నిర్మాణ పనులకు మంత్రి నారా లోకేశ్ బుధవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ప్రసంగించారు. ప్రతి ఛాంపియన్ వెనుక కష్టపడిన తల్లిదండ్రులు, ఎప్పుడూ వెన్నుదన్నుగా నిలిచే కోచ్‌లు ఉంటారని మంత్రి లోకేశ్ వ్యాఖ్యానించారు. ...మిగతా 2 లో...



# డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో ఏపీ యువత భాగస్వామ్యం

## ఐబీఎం ఫ్యూచర్‌నౌ సెంటర్ తోడ్పాటు

## విశాఖలో సెంటర్‌ను ప్రారంభించిన మంత్రి లోకేశ్

విశాఖపట్నం,ఆగస్ట్5(ప్రజా సీమ ): ...మిగతా 2 లో...



# మత్స్యకారులకు చారిత్రక భరోసా

## బీమా, సబ్సిడీ, భృతిలో కూటమి ప్రభుత్వ విప్లవాత్మక నిర్ణయాలు

- గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిన బీమా పరిహారాలన్నీ చెల్లింపు
- విద్యుత్ సబ్సిడీలో భారీ పెంపు - మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

అమరావతి, ఆగస్ట్ 05 (ప్రజా సీమ )

: మత్స్యకారుల సంక్షేమాన్ని అత్యున్నత ప్రాధాన్యంగా తీసుకుని కూటమి ప్రభుత్వం చారిత్రక నిర్ణయాలు అమలు చేస్తోందని రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ...మిగతా 2 లో...



# సీమ తాగునీటి అవసరాలకు శ్రీశైలం నీరు

- 2027 జూన్ వరకు భద్రపరచుకోవాల్సిందే
- నీటిని విడుదల చేసినట్లు వెల్లడించిన మంత్రి నిమ్మల

అమరావతి,ఆగస్ట్5(ప్రజా సీమ )

రాయలసీమ తాగునీటి అవసరాల కోసం శ్రీశైలం నుంచి నీటిని విడుదల చేశామని మంత్రి నిమ్మల రామా నాయుడు తెలిపారు.మాట్లాడుతూ.. ఎల్‌నినో నేపధజలాలన్న 119 టీఎం సీలకు తోడు, రాబోయే 10 రోజులలో మరొక 100 టీఎంసీల వరకు ఇన్ ఫ్లో రావచ్చని అంచనా వేస్తున్నామన్నారు.



# ఆర్ అండ్ బీ శాఖ పురోగతిపై క్షేత్రస్థాయి అధికారులతో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సమీక్ష

విజయవాడ, ఆగస్టు 5 (ప్రజా సీమ )

ఆర్ అండ్ బి శాఖ పురోగతిపై క్షేత్రస్థాయి అధికారులతో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. విజయవాడ ఆర్ �& బీ శాఖ ఈఎన్సీ కార్యాలయంలో ఈఎన్సీ రామచంద్ర, శేషు కుమార్, చీఫ్ ఇంజినీర్లు విజయ శ్రీ, నవీన్, బుచ్చిరాజు, ఎస్ ఇ, ఈఈ లు, ఆ శాఖ ఉన్నతాధికారులత బీ రహ దారులు ఉండగా, 10,238 కి.మీ రహదారుల అభివృద్ధి చేపట్టాల్సి ఉందన్న మంత్రి, రూ.2,500 కోట్ల తో 6,061 కి.మీ రహదారుల అభివృద్ధి పనుల్లో 53 % మాత్రమే పూర్తి చేసామని అధికారులు తెలి పారు. రూ.514 కోట్లతో చేపట్టిన పనుల్లో తీవ్ర జాప్యం నెలకొన్న క్రమంలో, వెనుకబడి ఉన్న జిల్లాల అధికారులు మరింత పురోగతి సాధించాలని మంత్రి సూచించారు.



# సూక్ష్మ స్థాయి ప్రణాళిక ద్వారా విశాఖ రీజియన్ అభివృద్ధి

అమరావతి,ఆగస్ట్5(ప్రజా సీమ )

సూక్ష్మ స్థాయి ప్రణాళిక ద్వారా విశాఖ రీజియన్ మొత్తం అభివృద్ధి చేయాలన్నదే వీఈఆర్ విశాఖ ఎకనామిక్ రీజియన్ ప్రాజెక్టు లక్ష్యమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. బుధవారం విశాఖ ఎకనామిక్ రీజియన్ అభివృద్ధి ప్రణాళికలపై అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోవడంతో పాటు ఆయన పలు సూచనలు చేశారు. వివిధ ప్రాజెక్టులను అనుసంధానించటం ద్వారా విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్ ప్రగతి సాధించాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

...మిగతా 2 లో...

- వివిధ రంగాల్లో కీలక మైన ప్రాజెక్టులకు ప్రణాళిక
- రూ.9.50 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించేలా చర్యలు



# రౌడీయిజం ప్రదర్శించడమే రాజకీయమా?

- వైసిపి నేతల తీరుపై మండిపడ్డ మంత్రి సుభాష్

అమరావతి,ఆగస్ట్5(ప్రజా సీమ )

రౌడీయిజాన్ని ప్రదర్శించడం వైసీపీ రాజకీయ సంస్కృతిగా మారిందని ఏపీ మంత్రి వాసంశెట్టి సుభాశ్ మండి పడ్డారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి వాసంశెట్టి సుభాశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ పర్యటనలో గొడ్డలి పార్టీ శ్రేణులు బస్సులు అడ్డ పెట్టి, సైలెన్సర్లు తొలగించి బలప్ర

# పొగాకు రైతులకు జగన్ పరామర్శ....

మొదటిపేజీ తరువాయి

వైఎస్ జగన్ బుధవారం తూర్పు గోదావరి జిల్లాలోని దేవరపల్లిలో పర్యటించారు. ఈ సందర్భంగా పొగాకు యార్డులో రైతులను పరామర్శించి.. కొనుగోలు కేంద్రం వారితో ముఖాముఖి అయ్యారు. అనంతరం వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడుతూ.. 'చంద్రబాబు పాలనలో అన్ని వర్గాలు నష్టపోతున్నాయి. విద్య, వైద్య, పారిశ్రామిక రంగాల్లో విధ్వంసం కనిపిస్తోంది. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమ కేసులు, అరెస్టులు. చంద్రబాబుది వెన్నుపోటు పార్టీ. చంద్రబాబు వల్ల ప్రజలకు బాధే మిగిలింది. 27 నెలల బాబు పాలనలో రైతులకు గిట్టుబాటు ధర లేదు. రాష్ట్రంలో రైతులు రోడ్డునపడ్డారు. రైతుల ఆత్మహత్యలు ప్రభుత్వానికి కనబడటం లేదా?. బాధిత రైతు కుటుంబాలను కనీసం పరామర్శించలేదు. చంద్రబాబు పాలనలో రైతులు నష్టపోయారు. పొగాకుతో పాటు ఏ పంటకు గిట్టుబాటు ధర లేదు. పొగాకు రైతులు ఆందోళనలో ఉన్నారు. గిట్టుబాటు ధర రాక వెంకటేశ్వరరావు అనే రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. ఆ కుటుంబాన్ని ప్రభుత్వ పెద్దలు పరామర్శించలేదు. వైఎస్సార్‌సీపీ హయాంలో పొగాకు ధర రూ.289గా ఉంది. కానీ, ఇప్పుడు కేజీ పొగాకు ధర రూ.236 మాత్రమే పలుకుతోంది. కూటమి ఉత్తరాది ప్రాంతంలో టొబాకో బోర్డు 49.70 మిలియన్ కేజీల పొగాకును కొనుగోలు చేస్తామని లిఖితపూర్వకంగా హామీ ఇచ్చినప్పటికీ 10 మిలియన్ కేజీలు (20? కంటే తక్కువ) మాత్రమే కొనుగోలు చేశారు. ?రాష్ట్రంలో ఈ సంవత్సరం 232 మిలియన్ కేజీల పొగాకు ఉత్పత్తి కాగా. ఇప్పటివరకు కేవలం 47.3 మిలియన్ కేజీలు మాత్రమే కొనుగోలు జరిగింది. వేలం కేంద్రాలలో 30నుండి 40శాతం వరకు పొగాకును రిజెక్ట్ చేస్తున్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దించి ప్రతి గ్రేడ్‌కు ప్రారంభ ధరను నిర్ణయించడం వల్ల కంపెనీల మధ్య పోటీ పెరిగి రైతులకు మంచి ధర లభించింది. రూ. 3,000 కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేసి ఐదేళ్లలో రూ. 7,800 కోట్ల మేర కొనుగోళ్లు చేపట్టాం. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో సకాలంలో రుణాలు చెల్లించిన రైతులకు రూ. 1 లక్ష వరకు సున్నా వడ్డీ రుణాలు ఇచ్చాం. 84.66 లక్షల మంది రైతులకు రూ. 2,050 కోట్లు అందించాం. చంద్రబాబు వచ్చాక సున్నా వడ్డీ పథకం రద్దు చేశారు. రైతు భరోసా సాయంలో కూడా కోతలు పెట్టారు. చంద్రబాబు పాలన రైతులకు హానికరం. కూటమి ప్రభుత్వం దళారీతో రాజీ పడింది. దళారులు సిండికేటుగా మారి రైతుల పొట్టగొడుతున్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులను ఆదుకుంటాం' అని హామీ ఇచ్చారు. అంతకుముందు.. వైఎస్ జగన్‌తో దేవరపల్లి పొగాకు రైతులు తమ ఆవేదనను చెప్పుకున్నారు. గిట్టుబాటు ధర లేదని వాపోయిన పొగాకు రైతులు. కూటమి ప్రభుత్వం వచ్చాక నష్టపోయామని రైతుల ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్క ఎమ్మెల్యే, ఎంపీగానీ ఇక్కడికి రాలేదన్న రైతులు. 98 శాతం పొగాకును రూ.170కే కొంటున్నారు. మీరు వస్తున్నారని రూ.10 పెంచారు.వైఎస్సార్‌సీపీ హయాంలో లక్ష వరకు వడ్డీ లేని రుణాలు ఇచ్చారు. ఈ ప్రభుత్వంలో రుణానికి వడ్డీ వసూలు చేస్తున్నారు. కూటమి ప్రభుత్వంలో ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఉందన్నారు. కేజీ పొగాకుకు రూ.70 నష్టపోతున్నాం. పొగాకు కొనే దాని కంటే రిజక్ట్ చేసేదే ఎక్కువ. ఎకరానికి రూ.3 లక్షల పెట్టుబడి.. గిట్టుబాటు రావడం లేదు. వైఎస్సార్‌సీపీ హయాంలో లోగ్రేడ్ పొగాకు కూడా కొనేవారు. ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదు. కూటమి ప్రభుత్వంతో మేము నష్టపోతున్నాం అని అన్నారు.

# మత్స్యకారులకు చారిత్రక భరోసా

మొదటిపేజీ తరువాయి

గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన ప్రతి అంశంలోనూ న్యాయం చేస్తూ, మత్స్యకార కుటుంబాలకు నిజమైన భరోసా కల్పిస్తున్నామన్నారు. మాటల్లో కాదు... చేతల్లో సంక్షేమాన్ని చూపించడమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ విధానమని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. గత ప్రభుత్వం పెండింగ్‌లో ఉంచిన మత్స్యకారుల బీమా పరిహారాలను పూర్తిగా చెల్లించడంతో పాటు, బీమా పథకాన్ని విస్తరించడం, విద్యుత్ సబ్సిడీని గణనీయంగా పెంచడం, వేట నిషేధ కాల భృతిని భారీగా పెంచి అందించడం వంటి అనేక చారిత్రక నిర్ణయాలను ప్రభుత్వం అమలు చేసిందన్నారు. గణాంకాలే కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి, గత ప్రభుత్వ వైఫల్యాలకు ప్రత్యక్ష సాక్ష్యాలని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. మత్స్యకారులకు నిజమైన మేలు జరిగిందంటే అది తెలుగుదేశం పార్టీ నాయకత్వంలోని ప్రభుత్వాల హయాంలోనే జరిగిందని, మత్స్యకారుల సంక్షేమాన్ని రాజకీయాల కోసం కాకుండా బాధ్యతగా భావించి పనిచేసిన చరిత్ర తెలుగుదేశం పార్టీకి ఉందన్నారు. కానీ గత వైసీపీ ప్రభుత్వం మత్స్యకారులను అన్ని విధాలా నిరాశపరిచింది. మరణించిన మత్స్యకారుల కుటుంబాలకు అందాల్సిన బీమా పరిహారాలు, నష్టపరిహారాలను సైతం చెల్లించకుండా పెండింగ్‌లో పెట్టింది. కుటుంబ పెద్దను కోల్పోయి తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలను ఆదుకోవాల్సిన సమయంలో కూడా ఆ ప్రభుత్వం మానవత్వం చూపలేకపోయింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గత ప్రభుత్వం పెండింగ్‌లో ఉంచిన బీమా పరిహారాలన్నింటినీ చెల్లించి బాధిత కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాం. ఈ బీమా పథకం అమలుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.2,56,66,000, కేంద్ర ప్రభుత్వం రూ.4,20,00,000 వెచ్చిస్తూ, మొత్తం రూ.6,76,66,000తో మత్స్యకార కుటుంబాలకు రక్షణ కల్పిస్తోంది. అంతేకాదు, కేవలం సంప్రదాయ మత్స్యకారులకే కాకుండా అర్హులైన మత్స్యరంగ అనుబంధ వృత్తుల్లో పనిచేస్తున్న కార్మికులను కూడా బీమా పరిధిలోకి తీసుకువచ్చి, వారి కుటుంబాలకు భరోసా కల్పించే చారిత్రక నిర్ణయం తీసుకున్నాం. గత ప్రభుత్వంతో పోలిస్తే మత్స్యకారుల బీమా పథకంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామని, గతంలో 18 నుంచి 60 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న మత్స్యకారులకు మాత్రమే బీమా వర్తించేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ వయోపరిమితిని 18 నుంచి 70 సంవత్సరాలకు పెంచి మరింత మంది మత్స్యకారులకు భరోసా కల్పించామని చెప్పారు.గతంలో ఈ పథకం కేవలం సముద్రంలో చేపల వేటకు వెళ్లే మత్స్యకారులకు మాత్రమే పరిమితమై ఉండేదని, ప్రస్తుతం సముద్ర మత్స్యకారులతో పాటు లోతట్టు ప్రాంతాల్లో చేపల వేట, చేపల పెంపకంపై ఆధారపడిన మత్స్యకారులకు కూడా బీమా వర్తించేలా విస్తరించామని మంత్రి వివరించారు. గతంలో సుమారు 1.30 లక్షల కుటుంబాలకు మాత్రమే రూ.5 లక్షల బీమా సౌకర్యం అందుబాటులో ఉండేదని, ప్రస్తుతం పథకాన్ని విస్తరించి సుమారు 8 లక్షల మంది వరకు బీమా రక్షణ కల్పించేలా చర్యలు చేపట్టామని తెలిపారు. అంతేకాకుండా, గత ప్రభుత్వంలో వేట చేస్తున్న సమయంలో మరణించినప్పుడే రూ.5 లక్షల బీమా పరిహారం లభించేదని, కానీ కూటమి ప్రభుత్వం ఆ పరిమితిని తొలగించి ఫిషింగ్ కార్యకలాపాల్లో ఉన్న సమయంలోనైనా, ఇంటి వద్ద ఉన్నప్పుడైనా, ఏ కారణంతో మరణించినా అర్హులైన మత్స్యకార కుటుంబాలకు రూ.5 లక్షల బీమా ప్రయోజనం అందేలా చారిత్రక నిర్ణయం తీసుకుందని మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు. గతంలో ఈ పథకం ప్రత్యక్షంగా చేపల వేటలో పాల్గొనే మత్స్యకారులకు మాత్రమే పరిమితమై ఉండేదని, ఇప్పుడు రొయ్యల పరిశ్రమలు, ఫీడ్ పరిశ్రమలు, రొయ్యలు, చేపల చెరువులు తదితర మత్స్యరంగ అనుబంధ వృత్తుల్లో పనిచేస్తున్న కార్మికులను కూడా బీమా పరిధిలోకి తీసుకొచ్చామని తెలిపారు. ఆర్థికంగా అనేక సవాళ్లు ఉన్నప్పటికీ, మత్స్యకారులు, మత్స్యరంగ కార్మికులు, వారి కుటుంబాల సంక్షేమమే లక్ష్యంగా రూ.6.82 కోట్లకు పైగా వెచ్చించి లక్షలాది మందికి బీమా రక్షణ కల్పిస్తున్నామని పేర్కొన్నారు.

## సూక్ష్మ స్థాయి ప్రణాళిక ద్వారా

# విశాఖ రీజియన్ అభివృద్ధి

మొదటిపేజీ తరువాయి

నిధుల కన్వర్జెన్స్ ద్వారా వీఈఆర్ పరిధిలో అభివృద్ధి చేపట్టాలని సూచించారు. అవసరమైన మేరకు వీజీఎఫ్ స్కీంను అమలు చేయాలని తెలిపారు. ఈ సమీక్షకు సీఎస్ సాయిప్రసాద్, ఆర్థిక, పరిశ్రమలు, పురపాలక, అటవీ, ఇంధన, పర్యాటక శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్ అభివృద్ధి ప్రణాళికలపై ముఖ్యమంత్రి బుధవారం రాష్ట్ర సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. వివిధ రంగాల్లో కీలకమైన ప్రాజెక్టుల ద్వారా రూ.9.50 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించేలా విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్ ప్రాజెక్టు చేపట్టినట్లు తెలిపారు. రూ.3.50 నుంచి రూ.4 లక్షల కోట్ల మేర ప్రభుత్వ పెట్టుబడులు పెడుతున్నట్లు వెల్లడించారు. ప్రైవేట్ రంగం నుంచి రూ.5.30 లక్షల కోట్లు రాబట్టేలా కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. బేసిటీ ప్రాజెక్ట్ యాంకర్ ప్రాజెక్టుగా పెట్టుకుని విశాఖపట్నం రీజియన్ అభివృద్ధి చేపట్టాలని ప్రభుత్వం ఆలోచిస్తోందని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. సూక్ష్మస్థాయి ప్రణాళిక ద్వారా విశాఖపట్నం రీజియన్ మొత్తం అభివృద్ధి చేయాలన్నదే వీఈఆర్ ప్రాజెక్టు లక్ష్యమని స్పష్టం చేశారు. వీఈఆర్ పరిధిలో ఉన్న ప్రతి ప్రాంతాన్ని, ప్రతి రంగాన్ని పరిగణనలోకి తీసుకుని అభివృద్ధి ప్రణాళికలను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఏఐ డేటా సెంటర్ల ఎకో సిస్టం, పోర్టు ఆధారిత పరిశ్రమలు, టూరిజం, హైడ్రోజన్, క్లీన్-టెక్ ఎనర్జీలపై దృష్టి సారించాలని అన్నారు. మూలపేట పోర్టు నుంచి రాజమహేంద్రవరం అఖండ గోదావరి ప్రాజెక్టు వరకూ వీఈఆర్ అభివృద్ధిలో భాగంగా ఉండాలని సీఎం సూచించారు. వివిధ రంగాల్లో కీలకమైన ప్రాజెక్టుల ద్వారా రూ. 9.50 లక్షల కోట్ల పెట్టుబడుల్ని ఆకర్షించేలా విశాఖ ఎకనామిక్ రీజియన్ ప్రాజెక్టు. రూ. 3.50-4 లక్షల కోట్ల మేర ప్రభుత్వ పెట్టుబడులు.. ప్రైవేట్ రంగం నుంచి రూ. 5.30 లక్షల కోట్లు రాబట్టేలా కార్యాచరణ. బేసిటీ ప్రాజెక్ట్ యాంకర్ ప్రాజెక్టుగా పెట్టుకుని విశాఖ రీజియన్ అభివృద్ధి చేపట్టాలని ప్రభుత్వ ఆలోచన. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. వీఈఆర్ పరిధిలో ఉన్న ప్రతి ప్రాంతాన్ని.. ప్రతి రంగాన్ని పరిగణనలోకి తీసుకుని అభివృద్ధి ప్రణాళికలను సిద్ధం చేయాలని సూచించారు. ఏఐ డేటా సెంటర్ల ఎకో సిస్టం, పోర్టు ఆధారిత పరిశ్రమలు, టూరిజం, హైడ్రోజన్, క్లీన్-టెక్ ఎనర్జీ ఉండాలన్నారు. మూలపేట పోర్టు నుంచి రాజమహేంద్రవరం అఖండ గోదావరి ప్రాజెక్టు వరకూ వీఈఆర్ అభివృద్ధిలో భాగంగా ఉండాలన్నారు. వివిధ ప్రాజెక్టులను అనుసంధానించటం ద్వారా విశాఖ ఎకనామిక్ రీజియన్ ప్రగతి సాధించాలని స్పష్టం చేశారు. నిధుల కన్వఙ్గ÷న్స్ ద్వారా వీఈఆర్ పరిధిలో అభివృద్ధి చేపట్టాలని సూచించారు. అవసరమైన మేరకు వీజీఎఫ్ స్కీంను అమలు చేయాలన్నారు.

# విశాఖలో పివి సింధు స్పోర్ట్స్ అకాడమీ

మొదటిపేజీ తరువాయి

కేవలం బ్యాడ్మింటనే కాకుండా, అన్ని రకాల క్రీడలకు కేంద్రంగా ఈ అకాడమీని తీర్చిదిద్దాలనేది సీఎం చంద్రబాబు ఆలోచన అని పేర్కొన్నారు. ఈ మేరకు ఈ అకాడమీ రూపుదిద్దుకుంటోందని వివరించారు. ఈ సంస్థ బ్యాడ్మింటన్‌కే పరిమితం కాకుండా.. స్విమ్మింగ్, జిమ్నాస్టిక్స్, షూటింగ్, వెయిట్‌లిఫ్టింగ్, బాస్కెట్‌బాల్, ఫుట్‌బాల్ క్రీడలకు కూడా నిలయంగా మారనుందని వెల్లడించారు. ఆస్ట్రేలియా, ఖతార్ తరహాలో మన దేశంలోనూ ప్రపంచ ల సహకారం ఎప్పుడూ ఉంటుందని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. 90వ దశకంలోనే క్రీడలపై సీఎం చంద్రబాబు నమ్మకం ఉంచారని ప్రస్తావించారు. ఆ మేరకు ప్రభుత్వ ఉద్యోగాల్లో క్రీడాకారులకు ప్రాధాన్యం కల్పించి క్రీడా విప్లవానికి చంద్రబాబు బాటలు వేశారని ఉద్ఘాటించారు. ఈ అకాడమీ కేవలం బ్యాడ్మింటన్ మాత్రమే కాకుండా, అనేక క్రీడలకు కేంద్రంగా మారి ఆంధ్రప్రదేశ్‌లో క్రీడా సంస్కృతిని పెంచుతుందని వివరించారు. తరగతి గది జ్ఞానాన్ని ఇస్తే, క్రీడలు మనకు వ్యక్తిత్వాన్ని, పోరాట పటిమను నేర్పుతాయని చెప్పుకొచ్చారు. అందుకే ఏపీలో ప్రతి శనివారం 'నో బ్యాగ్ డే'గా ప్రకటించామని తెలిపారు. ప్రతి చిన్నారిలోనూ ఒక సహజ ప్రతిభ దాగి ఉంటుందని వివరించారు. దానిని వెలికితీసి ప్రోత్సహించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.

# డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో ఏపీ యువత భాగస్వామ్యం

మొదటిపేజీ తరువాయి

ప్రపంచ డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో ఏపీ యువత భాగస్వామ్యం కావాలని మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. ప్రపంచ దిగ్గజ ఐటీ సంస్థ ఐబీఎం నూతన ఐబీఎం కన్సల్టింగ్ ఫ్యూచర్ నౌ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ సేవలు, సాంకేతికత ఆధారిత ఆవిష్కరణలకు ప్రపంచ కేంద్రంగా విశాఖపట్నం ఆవిర్భవించడాన్ని ఐబీఎం ఫ్యూచర్‌నౌ సెంటర్ తోడ్పాటును అందిస్తోందన్నారు. సాంకేతిక పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు నాణ్యమైన ఉపాధిని సృష్టించడం, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న ప్రతిభను అభివృద్ధి చేయడం, ఏపీ యువత ప్రపంచ డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో భాగమయ్యేలా చేసే ఒక సంపూర్ణ పర్యావరణ వ్యవస్థను నిర్మించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి అన్నారు. ఆంధ్రప్రదేశ్ పట్ల ఐబీఎం చూపుతున్న నిరంతర నిబద్ధతను స్వాగతిస్తున్నామని చెప్పారు. ఏఐ, డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ కోసం విశాఖపట్నాన్ని భారతదేశంలోని అగ్రగామి కేంద్రాలలో ఒకటిగా తీర్చిదిద్దడానికి ఐబీఎంతో కలిసి పనిచేయడానికి ఎదురు చూస్తున్నామని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా కన్సల్టింగ్ సేవలు, ఏఐ ఫస్ట్ ట్రాన్స్‌ఫర్మేషన్ ప్రాజెక్టులకు మద్దతుగా ఐబీఎం కన్సల్టింగ్ ఫ్యూచర్‌నౌ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. భారతదేశ సాంకేతిక ఆవిష్కరణలు, ప్రతిభావంతులైన మానవ వనరుల అభివృద్ధిపై సంస్థ కొనసాగిస్తున్న పెట్టుబడులకు ఇది మరో కీలక ముందడుగు కానుంది. ఈ సెంటర్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఖాతాదారులకు కన్సల్టింగ్, సాంకేతిక సేవలను అందించనుంది. ఇందులో కృత్రిమ మేధస్సు, హైబ్రిడ్ క్లౌడ్, సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్, డేటా అండ్ అనలిటిక్స్, సైబర్ సెక్యూరిటీ, ఎంటర్‌ప్రైజ్ ట్రాన్స్‌ఫర్మేషన్ వంటి కీలక రంగాల్లో సేవలు అందించనున్నారు. అదేవిధంగా ఏఐ ఆధారిత క్లౌడ్ ట్రాన్స్‌ఫర్మేషన్, ఎ÷-లాట్‌ఫార్మ్ ఇంజనీరింగ్, సర్వీస్ ఇంటిగ్రేషన్, క్వాలిటీ ఇంజనీరింగ్, యూజర్ ఎక్స్‌పీరియన్స్ సేవలకు ఐబీఎం కన్సల్టింగ్ ఫ్యూచర్‌నౌ సెంటర్ ప్రధాన కేంద్రంగా పనిచేయనుంది.

# సీమ తాగునీటి అవసరాలకు శ్రీశైలం నీరు

మొదటిపేజీ తరువాయి

కృష్ణా జలాల్లో ఏపీ 63 శాతం వాటాను ప్రథమంగా తాగునీటికే ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. శ్రీశైలం రిజర్వాయర్ నీటిని ఎల్‌నినో దృష్ట్యా ప్రథమ ప్రాధాన్యంగా తాగునీటికి విడుదల చేస్తున్నామని తెలిపారు. హంద్రీనీవా పరిధిలోని రిజర్వాయర్లకు తాగునీటి అవసరాల కోసం 13 టీఎంసీలు అవసరమని మంత్రి వెల్లడించారు. పోతిరెడ్డిపాడు పరిధిలోని రిజర్వాయర్లకు తాగునీటి కోసం10 టీఎంసీలను రేపటి నుంచి విడుదల చేస్తున్నట్లు చెప్పారు. అలాగే, తెలుగుగంగ ద్వారా చెన్నై తాగునీటికై 10 టీఎంసీల నీరు విడుదల చేయాల్సి ఉందన్నారు. నాగార్జున సాగర్, రైట్ కెనాల్, లెఫ్ట్ కెనాల్ పరిధి తాగునీటికి 32 టీఎంసీలు అవసరమన్నారు. వారం, వారం సమీక్ష చేసుకుని ఎల్‌నినో విపత్తును ఎదుర్కొనే విధంగా వర్షాలు, వరదల ఆధారంగా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడతామని తెలిపారు. జిల్లాల కలెక్టర్లు, ఇరిగేషన్, రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయం చేసుకుంటూ నీటి భద్రతకు చర్యలు చేపట్టాలని మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశించారు.

# రౌడీయిజం ప్రదర్శించడమే రాజకీయమా?

మొదటిపేజీ తరువాయి

ఈరోజు (బుధవారం) అమరావతి వేదికగా మీడియాతో మంత్రి సుభాశ్ మాట్లాడారు. పొగాకు రైతుల సమస్యలపై మాట్లాడే నైతిక అర్హత జగన్‌కు లేదని చెప్పుకొచ్చారు. వైసీపీ హయాంలో కేవలం 12.9 మిలియన్ కిలోల హెచ్‌డీ బర్లీ పొగాకు కొనుగోలు జరిగిందని మంత్రి సుభాశ్ ప్రస్తావించారు. తమ ప్రభుత్వం 28.9 మిలియన్ కిలోల హెచ్‌డీ బర్లీ పొగాకును కొనుగోలు చేసి రైతులకు మద్దతుగా నిలిచిందని తెలిపారు. పొగాకు కొనుగోళ్ల ద్వారా రైతులకు సుమారు రూ.270 కోట్ల ఆర్థిక ప్రయోజనాన్ని తమ ప్రభుత్వం కల్పించిందని వెల్లడించారు. అంతర్జాతీయ మార్కెట్ ధరల పతనం, యుద్ధ పరిస్థితులు వంటి ప్రతికూల పరిస్థితుల్లో కూడా తమ ప్రభుత్వం రైతులకు అండగా ఉందని చెప్పుకొచ్చారు. కిలోకు రూ.10 ప్రోత్సాహక సాయం అందిస్తూ తమ ప్రభుత్వం సుమారు రూ.100 కోట్ల భారాన్ని భరిస్తోందని మంత్రి సుభాశ్ తెలిపారు. రైతులకు రూ.50 వేల వరకు వడ్డీలేని రుణాలు అందించే అంశంపై కేంద్రంతో చర్చలు జరుగుతున్నాయని అన్నారు. తమ ప్రభుత్వం సమస్యల పరిష్కారంపై దృష్టి పెడుతుంటే, జగన్ మాత్రం బలప్రదర్శనలు, రాజకీయ ఆరోపణలకే పరిమితమయ్యారని దుయ్యబట్టారు.ప్రజా సమస్యల కంటే రాజకీయ ప్రచారానికే గొడ్డలి పార్టీ ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి సుభాశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# 15 ఏళ్ల బాలికతో బలవంతంగా క్షమాపణలు

మొదటిపేజీ తరువాయి



నిరసనల్లో పాల్గొన్న విద్యార్థులతో కలిసి ఆయన బుధవారం మీడియాతో మాట్లాడారు. విద్యార్థుల ఇళ్లకు గుండాలను పంపించారని, 15 ఏళ్ల బాలికతో బలవంతంగా క్షమాపణలు చెప్పించారని రాహుల్ గాంధీ ఆరోపించారు. నిరసనకారులు రాజ్యాంగ పరిరక్షకులని, కూప్పకూలుతున్న పనికిరాని విద్యా వ్యవస్థను ప్రశ్నిచడంలో ఎలాంటి తప్పు లేదని అన్నారు. నిరసనల్లో పాల్గొన్న వారి ఇళ్లకు గుండాలను పంపించారని, ఆ తర్వాత 15 ఏళ్ల బాలికతో బలవంతంగా క్షమాపణలు చెప్పించి, ఆ క్షమాపణలు అంగీకరించారని, ఇది పూర్తిగా అర్థరహితం, దీనిని తాము అంగీకరించమని రాహుల్ గాంధీ అన్నారు. విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ చేశారని, వారిని వేధించారని ఆరోపించారు. దేశంలో పారదర్శకంగా పనిచేసే విద్యా వ్యవస్థ అవసరమని అన్నారు. విద్యార్థులు ఎలాంటి హింసకు పాల్పడలేదని, వారిపై లాఠీచార్జ్ చేయడం, వేధించడం సరికాదని అన్నారు. తమ భవిష్యత్తు కోసం పోరాడుతున్న విద్యార్థులపై గర్వంగా ఉందని పేర్కొన్నారు.

# ఆర్ అండ్ బీ శాఖ పురోగతిపై క్షేత్రస్థాయి అధికారులతో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సమీక్ష

మొదటిపేజీ తరువాయి



డిమాండ్ కు తగ్గట్లు బిటుమన్ సప్లై లో కొరతతో పనులు ముందుకు సాగట్లేదని అధికారులు సమాధానం ఇచ్చారు. రెండేళ్లలో కూటమి ప్రభుత్వం రూ.8,530 కోట్ల నిధులు మంజూరు చేసి, పనులు చేపడితే, ఇప్పటికే రూ.4,110 కోట్ల బిల్లులు చెల్లించామన్న మంత్రి,నెల వారీ టార్గెట్ పెట్టుకొని పెండింగ్ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ం ో ఉ్ల అభివృద్ధి పనుల్లో వెనుకబడిన జిల్లాల్లో వచ్చే నెలలో స్వయంగా పర్యటిస్తానని, ఈ లోపు పురోగతి సాధించాలని అధికారులకు మంత్రి సూచించారు. ఉభయగోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో తరచూ దెబ్బతినే 1,009 కి.మీ రహదారుల అభివృద్ధికి రూ.1,683 కోట్ల ప్రతిపాదనలకు ప్రభుత్వం అనుమతి రావాల్సి ఉందని చెప్పారు. శిథిలావస్థలో ఉన్న దాదాపు 100 వంతెనల పునర్ నిర్మాణానికి రూ. 818 కోట్ల ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపినట్లు వివరించారు.పత్రికలు, సోషల్ మీడియాలో వచ్చే ప్రతికూల వార్తలపై క్షేత్రస్థాయి అధికారులు జవాబుదారీతనంతో వ్యవహరించాలని మంత్రి ఆదేశించారు.

ప్రజాసీమ

# సంపాదకీయం

## ఉదయనిధి బరితెగింపు విమర్శలు !

అధికారంలో ఉంటే పెసరం మాటలు..రెచ్చగొట్టే ప్రసంగాలు..సనాతన ధర్మంపై అవాకులు చెవాకులు పేలడం వంటివన్నీ చూశాం. డిఎంకె నేత ఉదయనిధి స్టాలిన్ నేపథ్యం ఇది. ఏదిపడితే అది మాట్లాడిన తీరుపై దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తం అయ్యాయి. డిప్యూటి సిఎంగా అధికారం వెలగబెడుతూనే సనాతన ధర్మంపై నోరు పారేసుకున్నాడు. ఇలాంటి వారికి నటుడు ప్రకాశ్ రాజ్ లాంటి వారు చెంచాలుగా ఉన్నారు. తాజాగా ఉదయనిధి చేసిన వ్యాఖ్యలు తమిళనాట రచ్చరేపాయి. త్రిషా కృష్ణన్‌పై చేసిన వ్యాఖ్యలకు అరెస్టయి, కోర్టు తీర్పుతో బెయిల్‌పై బయటకు వచ్చాడు. అయినా తన పెడసరం మాటలాను తగ్గించుకుంటా నని అనడం లేదు. డిప్యూటి సిఎంగా పనిచేసిన వ్యక్తి కొంత సంయమనంగా ఉండాలి. అంత మాత్రాన నోటికి ఎంత వస్తే అంత మాట్లాడేస్తానంటే కుదరదు. తాత కరుణానిధి, తండ్రి స్టాలిన్ సంపాదించిన పొలిటికల్ క్రెడిబిలిటీని వివాదాస్పద వ్యాఖ్యలతో మంటకలిపేయడం లక్ష్యంగా ఉదయనిధి రాజకీయాలు సాగుతున్నాయి. తమిళనాడు రాజకీయ చరిత్రలో నాయకుల మధ్య విమర్శలు, ప్రతి విమర్శలు సర్వసాధారణం. అయితే రాజకీయ విమర్శల పేరుతో వ్యక్తిగత విషయాల జోలికి వెళ్లడం ఆందోళన కలిగించే విషయం. ప్రజా సమస్యలపై పోరాడాల్సిన ప్రతిపక్ష నేత ఉదయనిధి స్టాలిన్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఆయన ఇమేజ్‌ను దిగజార్చే అవకాశాలున్నాయి. శశికళ నుంచి నేటి త్రిష కామెంట్స్ వరకు ఆయన వ్యవహార శైలి రాజకీయాల్లో నైతికతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. నిరసనల్లో పొలిటికల్ పాయింట్లు మాట్లాడకుండా వ్యక్తిగత దాడులకు దిగడం సరైన పద్ధతి కాదన్నది అందరూ ముక్త కంఠంతో విమర్శించారు. ఈ తరహా వివాదాస్పద వ్యాఖ్యలు రాబోయే రోజుల్లో డీఎంకే పార్టీకి ఎలాంటి రాజకీయ మూల్యాన్ని చెల్లించేలా చేస్తాయో వేచి చూడాలి. అయితే రాజకీయాల్లో విమర్శలు సహజమే.. కానీ వ్యక్తిగత స్థాయికి దిగజారి మహిళలపై నోరు పారేసుకోవడం ఉదయ్ నిధి స్టాలిన్ వంటి నేతలకు మాత్రమే సాధ్యమని రుజువు చేసుకున్నారు. నటి త్రిషపై ఆయన చేసిన వ్యాఖ్యలతో తమిళనాడు ఒక్కసారిగా భగ్గుమంది.. అయితే ఇలాంటి మాటలు మాట్లాడటం ఆయనకు కొత్తేమీ కాదు. సనాతన ధర్మంపై ఆ మధ్య నోరు పారేసుకున్న ఉదయనిధి స్టాలిన్, గతంలోనూ నోటికి ఎంతొస్తే అంత మాట్లాడేవారు. తంజావూరులో కావేరి నీటి పంపకాల అంశంపై నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఉదయనిధి స్టాలిన్ మాట్లాడిన సందర్భంగా ప్రభుత్వ తీరును, ముఖ్యమంత్రి విజయ్‌ను తీవ్రంగా విమర్శించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడం మానేసి డీఎంకేపై రాజకీయ కక్షసాధింపులకు విజయ్ ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపించారు. ఉదయనిధి ప్రసంగిస్తున్న సమయంలో డీఎంకే కార్యకర్తలు నటి త్రిష పేరును నినాదాలుగా చేయడం ప్రారంభించారు. దానికి స్పందించిన ఉదయనిధి మన ప్రాంతానికి నీళు రాకపోయినా పర్లేదు అక్కడ నీళ్లు చేరాలనేది ఆయన ఆలోచన అని డబుల్ మీనింగ్ వచ్చేలా మాట్లాడారు. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయ్యాయి. మాజీ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ సహా పలువురు రాజకీయ నాయకులు దీనిని తీవ్రంగా ఖండించారు. ఇలాంటి నీచమైన మాటలతో మహిళలను కించపరిచారని విమర్శిస్తున్నారు. ఉదయనిధి స్టాలిన్ మహిళలను ప్రత్యర్థుల వ్యక్తిగత జీవితాలను లక్ష్యంగా చేసుకోవడం ఇదే మొదటిసారి కాదు. ఆయన ఎమ్మెల్యే కాకముందు నుంచి కూడా వరుస వివాదాస్పద వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచారు. 2021 అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో అప్పటి ముఖ్యమంత్రి పళనిస్వామిపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. శశికళ కాళ్లను పట్టుకోవడానికి పళనిస్వామి శవంలా పాకారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ ప్రసంగం వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అన్నాడిఎంకె నాయకులు అభ్యంతరం వ్యక్తంచేశారు. ఆయనపై డిఫమేషన్ కేసు కూడా నమోదు చేశారు. మహిళా నాయకులను, రాజకీయ ప్రత్యర్థులను దిగజార్చేలా మాట్లాడటం ఆయన శైలిగా మారిందనే విమర్శలు వచ్చాయి. విజయ్ నేతృత్వంలోని టీవీకే అధికారంలోకి వచ్చిన తర్వాత ఉదయనిధి తన వ్యాఖ్యల జోరు తగ్గించలేదు. దీనికితోడు అధికారం కోల్పోవడంతో తట్టుకోలేక పోతున్నాడు. మీడియా సమావేశంలో,తన ఎక్స్ ఖాతా పోస్ట్ ద్వారా ముఖ్యమంత్రి విజయ్‌ను సూటిగా లక్ష్యంగా చేసుకున్నారు. అసెంబ్లీ గౌరవానికి భంగం కలిగించేలా కుట్యక్తిగత వ్యాఖ్యలు చేశారు. విజయ్, ఆయన భార్య సంగీత మధ్య ఉన్న వివాదాలను ఈ రకంగా ప్రస్తావించడంపై టీవీకే శ్రేణులు భగ్గుమన్నాయి. మరో సందర్భంలో మాట్లాడిన ఉదయ్ నిధి త్వరలోనే టీవీకే ఎమ్మెల్యేలు అసెంబ్లీ ప్రాంగణంలో ఐటమ్ పాటలకు డాన్సులు చేస్తారని ఎద్దేవా చేశారు. ఈ వ్యాఖ్యలు శాసనసభ గౌరవాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. డిఎంకె అధినేత స్టాలిన్ తన కుమారుడిని కంట్రోల్ చేసుకోవాల్సిందే. లేకుంటే ఈ విపరీతాలు ఎంతకైనా దారితీస్తాయి. విమర్శలకు అలవాటు పడ్డ ఉదయనిధి ఇకముందు వివాదాలు సృష్టించేలా మాట్లాడకుండా ఉండలేడు. అందువల్ల డిఎంకె అధినేత స్టాలిన్‌ను అదుపులో పెట్టుకోకుంటే మూల్యం చెల్లించడం ఖాయం.

## పిఠాపురం జనసేనలో అంతర్గత విభేదాలా.

**అయిన వారికి ఆకుల్లో..**
**కానివారికి కంచాల్లో..**
**జెండా మోసిన వారికి నిరాశ..**
**కొత్తవారికి పదవులా.**

కాకినాడ జిల్లా (ప్రజా సీమ )

పిఠాపురం నియోజకవర్గ జనసేన పార్టీలో అంతర్గత విభేదాలు ఉన్నాయన్న చర్చ రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతోంది. పార్టీ ఆవిర్భావం నుంచి కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు గుర్తింపు దక్కడం లేదని, ఎన్నికలకు ముందు పార్టీలో చేరిన కొందరికి కీలక పదవులు అప్పగించడంతో సీనియర్ నాయకులు, కార్యకర్తల్లో అసంతృప్తి నెలకొన్నట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.

పవన్ కళ్యాణ్ విజయం కోసం ఏళ్ల తరబడి పార్టీ జెండా మోసిన తమలాంటి కార్యకర్తలను పక్కనపెట్టి, ఇటీవల పార్టీలో చేరిన వారికి పదవులు కట్టబెట్టారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. ఈ పరిస్థితుల కారణంగా కొందరు సీనియర్ కార్యకర్తలు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారనే చర్చ కూడా సాగుతోంది.

ఇదిలా ఉండగా, కొందరు నాయకులు గ్రూపులుగా విడిపోయి వ్యవహరిస్తున్నారని, ప్రజలకు అందుబాటులో లేకపోవడంతో పార్టీ ప్రతిష్ఠ దెబ్బతింటోందని కార్యకర్తలు అంటున్నట్లు తెలుస్తోంది. దీనివల్ల పార్టీతో పాటు జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు కూడా చెడ్డపేరు వస్తోందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం.

### 'సాదక్ కమిటీలపై పవన్ జోక్యం చేసుకోవాలి'

నియోజకవర్గంలో సాదక్ కమిటీలు, ఇతర పార్టీ కమిటీల ఏర్పాటు విషయంలో స్థానికులకు, పార్టీ ఆవిర్భావం నుంచి సేవలందిస్తున్న కార్యకర్తలకు ప్రాధాన్యం కల్పించాలని కార్యకర్తలు కోరుతున్నట్లు తెలుస్తోంది. కమిటీల ఎంపిక కోసం స్థానిక పరిస్థితులపై అవగాహన ఉన్న నాయకులతో పాటు, అవసరమైతే నిష్పాక్షికంగా పరిశీలించే నాన్-లోకల్ సభ్యులతో ప్రత్యేక ఎంపిక కమిటీని ఏర్పాటు చేసి నివేదిక ఆధారంగా నియామకాలు చేపట్టాలని వారు సూచిస్తున్నట్లు సమాచారం. దీంతో పార్టీలో నెలకొన్న అసంతృప్తికి తెరపడుతుందని కార్యకర్తలు భావిస్తున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.




## పిల్లల ప్రాణాలు అంటే లెక్క లేదా?









### బూత్ బంగ్లా ను తలపిస్తున్న పాఠశాల,,
### నడిమి సిద్ధవరంలో భయానకంగా భవనం,,
### విద్యార్థుల భవిష్యత్తుకు ఇదేనా నిదర్శనం,,

పెనగలూరు (ప్రజాసేవ)

ఆ మండలంలోని ఒక ప్రభుత్వ పాఠశాల పరిస్థితి చూస్తుంటే అసలు పిల్లల ప్రాణాలంటే లెక్కలేనట్లు కనిపిస్తుంది. బూత్ బంగ్లాను తలపిస్తున్నట్లు దర్శనమిస్తున్న పాఠశాలలో చిన్న చిన్న పిల్లలు చదువుకుంటున్న కనీసం వారికి కావలసిన సదుపాయాల కల్పనలో ప్రభుత్వం విఫలమైనట్లు కనిపిస్తుంది. తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం పెనగలూరు మండలం నడిమి సిద్ధవరం లో ఎంపీపీ పాఠశాల చూస్తుంటే ఇది పాఠశాలన లేక పాడుబడిన బూతు బంగ్లానా అనేలా ఇక్కడ పరిస్థితి దర్శనమిస్తుంది. విద్యార్థులకు మెరుగైన విద్యుత్ తో పాటు వారి భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన ప్రభుత్వం మరి ఇక్కడి విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించేందుకు, వారి ప్రాణాలకు ప్రమాదం ఉన్న భవనాన్ని సరిదిద్దేందుకు పూనుకోకపోవడం చూస్తుంటే మరి ఇక్కడి పిల్లల ప్రాణాలు అంటే ప్రభుత్వానికి కానీ నాయకులకి గాని లెక్క లేదా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ప్రమాదకరంగా తయారైన పెంకులు, ధ్వంసమైన కిటికీలు తలుపులు, అస్తవ్యస్తం గా ఉన్న పాఠశాల భవనం కి తోడు కనీసం తాగునీటి సౌకర్యం లేకపోవడంతో పిల్లలకు వంట వండుకోవాలని వంట మనిషి దూరంగా వెళ్లి నీరు తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఇక్కడ తయారైంది. మరి ప్రభుత్వ పాఠశాలలు కళకళలాడుతున్నాయని డబ్బాలు కొట్టుకునే ప్రభుత్వాలు మరి ఇక్కడ పరిస్థితి ఎందుకు పట్టించుకోలేదు అర్థం కాని పరిస్థితి. గత ప్రభుత్వం పిల్లలు తక్కువగా ఉన్నారని నాడు నేడులో ఈ పాఠశాలను చేర్చకపోవడంతో ఇక్కడి పరిస్థితి మరింత దుర్భరంగా తయారైంది. పాఠశాలను ఆధునికరించలేకపోయినా కనీసం ప్రమాదకరంగా ఉన్న పరిస్థితిని చక్కదిద్ది పిల్లల ప్రాణాలకు ముప్పు లేకుండా ఇక్కడ కనీసం మరమ్మత్తులు చేయాలని పలువురు కోరుతున్నారు. మరి ఇంత దారుణంగా ఉన్న ఈ పాఠశాల దుస్థితిని ఇక్కడి ఉపాధ్యాయుడు ఉన్నతాధికారులకు చేరవేశాడో లేదో తెలియదు కానీ నడిమిచ్చిద్దవరం పాఠశాల దుస్థితి చూస్తే అందులో పిల్లలు చదువుకునే పరిస్థితి కంటే ప్రాణాలను బలంగా పెట్టి పాఠశాలకు వెళుతున్న తీరు బాధాకరమనిపిస్తుంది. కావున వెంటనే అధికారులు నాయకులు స్పందించి ఈ పాఠశాలలో కావాల్సిన సదుపాయాలు కల్పించి పిల్లలను ప్రమాద బారిన పడకుండా కాపాడాలని పలువురు వేడుకుంటున్నారు.

ప్రజాసీమ

# ప్రజా సమస్యల పరిష్కారానికే ఇంటింటికి తెలుగుదేశం

**- టిడిపి రాష్ట్ర కార్యదర్శి పచ్చిపాల తులసి రామకృష్ణ స్పష్టం**

మదనపల్లె (ప్రజా సీమ)

ప్రజా సమస్యల పరిష్కారమే ఇంటింటికి తెలుగుదేశం లక్ష్యమని టిడిపి రాష్ట్ర కార్యదర్శి పచ్చిపాల తులసి రామకృష్ణ స్పష్టం చేశారు.పట్టణంలోని 20వ వార్డులో 10వ రోజైన బుధవారం ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం సత్యనారాయణస్వామి వీధిలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి పచ్చిపాల తులసి,రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పచ్చిపాల రామకృష్ణ ఆచారి ఆధ్వర్యంలో అట్టహాసంగా జరిగింది.ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుని ప్రభుత్వ సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.ఈ సందర్భంగా పచ్చిపాల తులసి మాట్లాడుతూ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు.పచ్చిపాల రామకృష్ణ ఆచారి మాట్లాడుతూ,కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.ఎమ్మెల్యే షాజహాన్ బాషా సారథ్యంలో మదనపల్లి నియోజకవర్గం శరవేగంగా అభివృద్ధి చెందుతోందని,అర్హులందరికీ పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయని కొనియాడారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జ్ తాజ్ బాషా,ఆర్గనైజింగ్ సెక్రటరీలు రాజేంద్ర ప్రసాద్,సంఘం రమేష్,ఉపాధ్యక్షుడు రెడ్డి విజయ్,జనరల్ సెక్రటరీ కార్తీక్,బూత్ ఇన్‌చార్జ్ పవన్,బీజేపీ నాయకుడు సురేష్‌తోపాటు టీడీపీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# కొత్తపల్లి మండలం వాకతిప్ప పీహెచ్‌సీని సందర్శించిన జనసేన పార్టీ ఇన్‌చార్జ్ రావు అక్షయ్

పిఠాపురం (ప్రజా సీమ )

కొత్తపల్లి మండల పరిధిలోని వాకతిప్ప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పిహెచ్ సి ) బుధవారం కొత్తపల్లి మండల జనసేన పార్టీ ఇన్‌చార్జ్ రావు అక్షయ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, కల్పిస్తున్న సౌకర్యాలు, అందుబాటులో ఉన్న మౌలిక వసతులపై ఆయన అక్కడి వైద్యులతో సుదీర్ఘంగా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.వైద్య సిబ్బందితో మాట్లాడిన అనంతరం రావు అక్షయ్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. అనంతరం హాస్పిటల్ ప్రాంగణాన్ని పరిశీలించి, ప్రజలకు అందుతున్న సేవలపై ఆరా తీశారు.ఆసుపత్రి ఆధునికీకరణ, ఇతర కొరతలపై వైద్యులు ఆయనకు పలు వినతులు సమర్పించారు. దీనిపై రావు అక్షయ్ సానుకూలంగా స్పందిస్తూ.. ఆసుపత్రి వైద్యులు కోరిన అన్ని సమస్యలను, మౌలిక సదుపాయాల కొరతను గౌరవ ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. పీహెచ్‌సీలో అవసరమైన మౌలిక వసతులను వీలైనంత త్వరగా మెరుగుపరిచేందుకు తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.





# వాట్సాప్‌లో వచ్చే నకిలీ నోటీసుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- ప్రజలకు జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి సూచనలు**

మదనపల్లె (ప్రజా సీమ) :




వాట్సాప్‌లో వచ్చే నకిలీ నోటీసుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి సూచించారు.ఈ సందర్భంగా బుధవారం ఆ మెసేజ్‌లలో ఉండే అనుమానాస్పద లింకులు లేదా ఫైల్స్ (జిప్,ఎక్స్‌ఈ) క్లిక్ చేస్తే ఫోన్ హ్యాక్ అయ్యి బ్యాంక్ ఖాతాలు క్షణాల్లో ఖాళీ అవుతాయి.ఐటీ శాఖ ఎప్పుడూ వాట్సాప్ ద్వారా నోటీసులు పంపదు కాబట్టి,గుర్తుతెలియని నంబర్ల నుండి వచ్చే మెసేజ్‌లకు ఎట్టి పరిస్థితుల్లోనూ స్పందించవద్దన్నారు .ఎవరైనా ఇటువంటి సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయాలని లేదా డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.సైబర్ క్రైమ్.జిఓవి.ఇన్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని ఎస్పీ సూచించారు.ఇటీవల కాలంలో సైబర్ నేరాలు అధికమైపోయాయని,ప్రజలు అప్రమత్తతో ఉండి తమ నగదును భద్రంగా ఉంచుకోవాలన్నారు

# స్కౌట్-గైడ్ యూనిట్ ప్రతి పాఠశాలలో ఏర్పాటు చేయాలి





**- జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ కె.సుబ్రహ్మణ్యం వెల్లడి**

**- ఘనంగా స్కౌట్ ప్రవేశాల గోడపత్రికల ఆవిష్కరణ**

మదనపల్లె (ప్రజా సీమ) :

జిల్లాలోని ప్రతి ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలో స్కౌట్--గైడ్ యూనిట్లను తప్పనిసరిగా ఏర్పాటు చేసి,విద్యార్థులను పెద్దసంఖ్యలో స్కౌటింగ్ ఉద్యమంలో భాగస్వాములను చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ కె.సుబ్రహ్మణ్యం పిలుపునిచ్చారు.మదనపల్లెలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన ప్రధానోపాధ్యాయుల సమావేశంలో స్కౌట్ ప్రవేశాల పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో బాలురకు స్కౌట్ యూనిట్,బాలికలకు గైడ్ యూనిట్ ఏర్పాటు చేయాలని ప్రధానోపాధా యులకు సూచించారు. విద్యాశాఖ అకాడమిక్ క్యాలెండర్‌లో పొందుపరిచిన స్కౌట్-గైడ్ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు.స్కౌటింగ్ ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు ,క్రమశిక్షణ ,సేవాభావం,దేశభక్తి,సామాజిక బాధ్యత పెంపొందుతాయని,ఇవే భవిష్యత్తులో వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతాయని తెలిపారు.స్కౌటింగ్‌లో రాజ్యపురస్కార్ వంటి ఉన్నత పురస్కారాలు పొందిన విద్యార్థులకు ఉన్నత విద్య,ఉద్యోగాల్లో ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రత్యేక ప్రాధాన్యత,రిజర్వేషన్ సౌకర్యాలు లభిస్తాయని వివరించారు. అదేవిధంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మదనపల్లె పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించనున్న జిల్లా స్థాయి మార్చ్‌పాస్ట్‌లో పాల్గొనే విద్యార్థుల ఎంపిక కార్యక్రమం కూడా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగింది.జిల్లా కార్యదర్శి మడితాటి నరసింహారెడ్డి పర్యవేక్షణలో విద్యార్థుల ఎత్తు,శారీరక దారుఢ్యం,క్రమశిక్షణ తదితర అంశాలను పరిశీలించి 32 మంది స్కౌట్స్,32 మంది గైడ్లను ఎంపిక చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ మడితాటి నరసింహారెడ్డి,అడ్వాన్స్‌డ్ స్కౌట్ మాస్టర్ నాగరాజు,మహమ్మద్ ఖాన్,బేసిక్ స్కౌట్ మాస్టర్ హర్షవర్ధన్ రెడ్డి,ఎంఈఓ రెడ్డి శేఖర్,జిల్లా సైన్స్ అధికారి శ్రీధర్,డీసీఈబీ కార్యదర్శి గంగాధర్,ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మిట్స్ వర్సిటీలో కాగ్నిజెంట్ ఆన్-క్యాంపస్ ప్రీ-ప్లేస్‌మెంట్ కనెక్ట్ కార్యక్రమం





**- హాజరైన కాగ్నిజెంట్ కంపెనీ ప్రతినిధులు**

మదనపల్లె (ప్రజా సీమ) :

మదనపల్లె సమీపంలోని (మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు ప్లేసెమెంట్ అండ్ ట్రేనినింగ్ విభాగము వారు బుధవారం ఇంజనీరింగ్ చివరి సంవత్సర విద్యార్థులకు టెక్నాలజీ మరియు ప్రొఫెషనల్ సేవలలో ప్రపంచ అగ్రగామి అయిన కాగ్నిజెంట్ రిక్రూట్‌మెంట్ బృందంచే ఆన్ - క్యాంపస్ ప్రీ-ప్లేస్‌మెంట్ కనెక్ట్ కార్యకమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విజయ భాస్కర్ చెన్నూర్,పోర్టుఫోలియో డెలివరీ లీడ్ కాగ్నిజెంట్ టెక్నాలజీస్ మరియు జితేందర్ సింగ్,హెచ్.ఆర్ సీనియర్ మేనేజర్,కాగ్నిజెంట్ క్యాంపస్ రిక్రూట్‌మెంట్ వారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా విజయ భాస్కర్ చెన్నూర్ మాట్లాడుతూ నేటి సాంకేతిక ప్రపంచంలో ఉద్భవిస్తున్న పరిశ్రమ ధోరణులు,డిజిటల్ పరివర్తనలో ఆవిష్కరణ పాత్ర మరియు భవిష్యత్తులో సిద్ధంగా ఉన్న కెరీర్‌ను నిర్మించడానికి విద్యార్థులకు అవసరమైన ముఖ్యమైన నైపుణ్యాల గురించి విలువైన అంతర్దృష్టులను విద్యార్థులతో పంచుకున్నారు. పరిశ్రమ అంచనాలు, నియామక ప్రక్రియలు మరియు కాగ్నిజెంట్‌లోని అవకాశాల గురించి విద్యార్థులకు ప్రత్యక్ష జ్ఞానాన్ని అందించడం ద్వారా విద్యావేత్తలు మరియు కార్పొరేట్ ప్రపంచం మధ్య అంతరాన్ని తగ్గించడం ప్రీ-ప్లేస్‌మెంట్ కనెక్ట్ లక్ష్యంగా పెట్టుకుందన్నారు .డేటా స్ట్రక్చర్స్,ప్రోగ్రామింగ్ ,డేటాబేస్‌లు ,కమ్యూనికేషన్ నైపుణ్యాలు,అప్టిట్యూడ్ మరియు ప్రాజెక్టులపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జితేందర్ సింగ్ మాట్లాడుతూ విద్యార్థులకు ఆన్లైన్ టెస్ట్ పై కావలసిన అవగాహనతోపాటు సేల్స్ ఫోర్స్ సర్వీస్ నౌ మరియు జావా పై పట్టు ఉండాలని విద్యార్థులతో అన్నారు.ఈ ఇంటరాక్టివ్ కార్యక్రమం మిట్స్ యూనివర్సిటీ విద్యార్థులు కాగ్నిజెంట్ బృందంతో నేరుగా చర్చించడానికి వీలు కల్పించింది,కంపెనీ పని సంస్కృతి మరియు కెరీర్ వృద్ధి అవకాశాలపై వారి అవగాహనను పెంచిందని ప్లేసెమెంట్ ఆఫీసర్ ద్రుపద్ వర్మ అన్నారు.విద్యార్థుల ప్రతిభను శక్తివంతం చేయడంలో నిరంతర సహకారం మరియు మద్దతు ఇచ్చినందుకు కాగ్నిజెంట్ నియామక బృందానికి యూనివర్సిటీ యాజమాన్యం తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు.

# కోలంక గ్రామంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వాకపల్లి దేవి సూర్య ప్రకాష్ అధ్యక్షతన ఘనంగా ఉచిత పశువుల వైద్య శిబిరం

పిఠాపురం (ప్రజాసీమ)

మండలం కోలంక గ్రామం నందు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వాకపల్లి దేవి సూర్య ప్రకాష్ ఆధ్వర్యంలో ఉచిత పశువుల వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏలేరు ప్రాజెక్టు వైస్ చైర్ పర్సన్ ఊటా ఆది విష్ణు (నానిబాబు), పిఠాపురం మండల జనసేన పార్టీ ఇంచార్జ్ వెన్న జగదీష్,శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ పెంకె జగదీష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేతినేడి గౌరి నాగలక్ష్మి విచ్చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో పశువులకు సమయపాలనలో టీకాలు వేయిస్తూ సరైన సమయంలో చికిత్స అందించడంలో పశువైద్య అధికారులు ఎంతో చాకచక్యంగా విధులు నిర్వహిస్తున్నారని, దీని ద్వారా పశుసంపద దిన దిన అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ చాలా పశువులకు వైద్యం అందించడం జరిగిందని సుమారు ఈ వైద్య శిబిరానికి 1000 పశువుల పైన ఉచితంగా మెడిసిన్స్ అందించడం జరిగిందని అంతేకాకుండా పశువైద్యశాల నందు మిగతా అవసరాలు ఏమైనా వస్తే తగిన వైద్యం అందించబడుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పిఠాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వాకపల్లి దేవి సూర్యప్రకాష్, ఏలేరు ప్రాజెక్టు వైస్ చైర్మన్ ఊట ఆది విష్ణు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ పెంకె జగదీష్, పిఠాపురం మండలం జనసేన పార్టీ ఇంచార్జ్ వెన్నా జగదీష్, అన్నవరం పాలక మండలి సభ్యులు గంజి గోవిందరాజు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కేతిరెడ్డి గౌరీ నాగలక్ష్మి, రామిశెట్టి సూరిబాబు, కారపురెడ్డి



వెంకటేష్, కొండపల్లి శివ, ఆది, పశు సంవర్ధక శాఖ సిబ్బంది జాయింట్ డైరెక్టర్ డాక్టర్ మనోజ్ కుమార్, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ డి.ఎస్ రమేష్ చందర్, మండల్ అసిస్టెంట్ డాక్టర్ రంజిత్ సింగ్, కోలంక డాక్టర్ హరీష్, కుమారపురం డాక్టర్ లావణ్య, వెల్దుర్తి డాక్టర్ రవీంద్ర, మార్కెట్ కమిటీ సెక్రటరీ ప్రమీల, సూపర్వైజర్ యోజనాదేవి,ఏ ఎంఎంఎస్ శ్రావణి, రాజశేఖర్, విజయకుమార్,ఎలుగుబంటి రాజారావు, ఔట్సోర్సింగ్ సిబ్బంది మరియు కూటమి ప్రభుత్వం నాయకులు రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మెగా డీఎస్సీపై వైసీపీ నేతల ఆరోపణలు అర్ధరహితం

**- విమర్శించిన తెలుగుదేశం పార్టీ నాయకులు**

మదనపల్లె (ప్రజా సీమ)



: రాష్ట్రంలో అత్యంత పారదర్శకంగా నిర్వహించిన మెగా డీఎస్సీపై వైసీపీ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తెలుగు దేశం పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు.బుధవారం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ వైస్ చైర్మన్,రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పఠాన్ ఖాదర్ ఖాన్,మదనపల్లె పట్టణ అధ్యక్షులు నాదెండ్ల అరుణ్ తేజ,రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులు పూసా చంద్రమోహన్ రెడ్డి,తెలుగుయువత నాయకులు అయూబ్ బాషా,కొత్తిండ్ల బావాజాన్,శివకృష్ణ,జీవరత్నం,సైషావలిలు మాట్లాడుతూ మెగా డీఎస్సీ ద్వారా 16,347 మంది అర్హులైన అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన కూటమి ప్రభుత్వ విజయాన్ని జీర్ణించుకోలేక వైసీపీ విషప్రచారానికి దిగిందని విమర్శించారు.మెగా డీఎస్సీలో అక్రమాలు జరిగా యని ఆరోపిస్తున్న వైసీపీ నేతలు ఒక్క ఆధారాన్ని కూడా చూపలేకపోయారని,బహిరంగ చర్చకు రావాలని పలుమార్లు సవాల్ చేసినా స్పందించ లేదన్నారు.కోర్టులో కూడా వారి ఆరోపణలకు ఆధారాలు లభించలేదని పేర్కొన్నారు.నారా లోకేష్ రాజీనామా చేయాలంటూ అదేవిధంగా సీబీఐ విచారణ చేపట్టాలని వైసీపీ చేస్తున్న డిమాండ్లు రాజకీయ దివాళా కోరుతనానికి నిదర్శనమని నిప్పులు చెరిగారు.జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో ఒక్క మెగా డీఎస్సీ కూడా నిర్వహించకుండా,జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగ యువతను మోసం చేశారని విమర్శించారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి,పెట్టుబడుల ఆకర్షణ,యువతకు ఉపాధి కల్పన లక్ష్యంగా ప్రభుత్వం సమర్థవంతంగా పనిచేస్తోందని తెలిపారు.ఈ సమావేశంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

ప్రజాసీమ

# అలసత్వానికితావులేకుండా 45 రోజుల కార్యాచరణ పూర్తి చేయాలి

## పంచాయతీ కార్యదర్శులకు డిప్యూటీ ఎంపీడీవో ఆదేశాలు

**పుల్లంపేట ప్రజాసీమ న్యూస్:**

తిరుపతి జిల్లా పుల్లంపేట మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులతో డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసులు సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 45 రోజుల యాక్షన్ ప్లాన్ లక్ష్యాలను ప్రతి గ్రామంలో సమర్థవంతంగా అమలు చేసి ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనాలు చేకూరేలా పనిచేయాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పారిశుద్ధ్యం, తడి చెత్త--పొడి చెత్త వేరు చేసే విధానం, ఇంటింటా చెత్త సేకరణ, వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణ, కంపోస్టు తయారీ, ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణ, మొక్కల సంరక్షణ, పరిశుభ్రమైన గ్రామాల నిర్మాణం వంటి అంశాల అమలు తీరుపై కార్యదర్శులను అడిగి తెలుసుకున్నారు. ప్రజల్లో అవగాహన పెంచేందుకు విస్తృత ప్రచారం నిర్వహించాలని, తడి చెత్తతో సేంద్రియ ఎరువును తయారు చేసి రైతులు, ప్రజలు వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన కార్యాచరణ ప్రణాళికను ఎలాంటి అలసత్వానికి తావులేకుండా అమలు చేయాలని, గ్రామాల్లో ప్రజల అవసరాలను గుర్తించి సమస్యలకు సత్వర పరిష్కారం చూపే విధంగా పనిచేయాలని అన్నారు. ప్రతి గ్రామంలో పరిశుభ్రత, తాగునీటి నిర్వహణ, మొక్కల సంరక్షణ, పారిశుద్ధ్య నిర్వహణ, ప్రభుత్వ పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అధికారులు గ్రామాల్లో



క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేయాలని సూచించారు. అలాగే 45 రోజుల యాక్షన్ ప్లాన్‌లో నిర్దేశించిన లక్ష్యాలను రోజువారీగా సమీక్షించి, పురోగతిని నమోదు చేయాలని కార్యదర్శులకు దిశానిర్దేశం చేశారు.

# బడి ఈడు పిల్లలు ఏ ఒక్కరూ బడి బయట ఉండ కూడదు

### -పదవ తరగతి లో వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా విద్యాశాఖ అధికారులు పనిచేయాలి:

### జిల్లా కలెక్టర్ శ్రీ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

**కాకినాడ జిల్లా (ప్రజా సీమ )**

కాకినాడ జిల్లా లో పాఠశాలల్లో విద్యార్థిని, విద్యార్థులు మరియు ఉపాధ్యాయుల హాజరు పై ప్రత్యేక నిఘా ఉంచాలని, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన నాణ్యతను మెరుగు పరచాలని జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరేంధిర ప్రసాద్ విద్యా శాఖ అధికారులను ఆదేశించారు..బుధవారం కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ మండల విద్యా శాఖ అధికారులతో (ఎం.ఇ.ఓ) నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమీక్షా సమావేశంలో విద్యాశాఖ అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.




# దుర్గాడ పొట్టి మిర్చికి జీఐ ట్యాగ్ కసరత్తు





### -ఐసీఏఆర్--నిర్కా, పాడా సంయుక్త చర్యలు.. రైతులకు శాస్త్రీయ సహకారం

**కాకినాడ జిల్లా (ప్రజా సీమ )**

తూర్పుగోదావరి జిల్లాకు ప్రత్యేక గుర్తింపుగా నిలిచిన దుర్గాడ పొట్టి మిర్చికి భౌగోళిక గుర్తింపు (జీఐ) ట్యాగ్ సాధించేందుకు ఐసీఏఆర్--నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ రీసెర్చ్ ఆన్ కమర్షియల్ అగ్రికల్చర్ (ఐసీఏఆర్-నిర్కా), పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (పాడా) సంయుక్తంగా కార్యాచరణ ప్రారంభించాయి .దుర్గాడ, గొల్లప్రోలు, చెందుర్తి, కత్తిపూడి ప్రాంతాల్లో సంప్రదాయంగా సాగు చేస్తున్న ఈ పొట్టి మిర్చి అధిక రంగు, మధ్యస్థ కారం కలిగి ఉండటంతో ఒలియోరెసిన్, సహజ రంగు తయారీ పరిశ్రమలకు అనుకూలంగా ఉండి మార్కెట్లో ప్రత్యేక డిమాండ్‌ను సంపాదించుకుంది. అయితే నల్ల త్రిప్స్ పురుగు ఉద్ధృతి కారణంగా ఇటీవలి కాలంలో సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గింది. ఐసీఏఆర్--నిర్కా శాస్త్రవేత్తల పరిశోధనల్లో దుర్గాడ పొట్టి మిర్చి ఈ ప్రాంత వాతావరణంలోనే అత్యుత్తమ నాణ్యతతో పండుతుందని నిర్ధారణ కావడంతో జీఐ ట్యాగ్ సాధనకు బలమైన ఆధారాలు లభించాయి. రైతులకు నాణ్యమైన నాట్లు, మొక్కల సంరక్షణ సామగ్రి అందించడంతో పాటు సమగ్ర పురుగు నివారణ (ఐపీఎం)పై సాంకేతిక మార్గదర్శకత్వం అందించనున్నట్లు అధికారులు తెలిపారు. పాడా ప్రాజెక్టు డైరెక్టర్ డా. ఎన్.వి. శివరాం ప్రసాద్ మాట్లాడుతూ జీఐ గుర్తింపు లభిస్తే దుర్గాడ పొట్టి మిర్చికి జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు రావడంతో పాటు రైతులకు అధిక ధరలు, మెరుగైన ఆదాయం లభిస్తుందని పేర్కొన్నారు. ఐసీఏఆర్--నిర్కా డైరెక్టర్ డా. ఎం. శేషు మాధవ్ రైతులకు అవసరమైన శాస్త్రీయ సాంకేతిక సహకారం నిరంతరం అందిస్తామని తెలిపారు. నాబార్డ్ జిల్లా అభివృద్ధి మేనేజర్ డా. వై. సోము నాయుడు జీఐ ప్రక్రియకు నాబార్డ్ పూర్తి సహకారం అందిస్తుందని, ప్రతిపాదిత పొట్టి మిర్చి సొసైటీకి పంట అనంతర నిర్వహణ, విలువ ఆధారిత ఉత్పత్తులు, మార్కెటింగ్ రంగాల్లో తోడ్పాటు అందజేస్తామని చెప్పారు. వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు స్వాతి, ఉద్యాన శాఖ అధికారి రాజశేఖర్ రైతులు శాస్త్రీయ పద్ధతులను అనుసరించి పొట్టి మిర్చి సాగును విస్తరించాలని సూచించారు. జీఐ ట్యాగ్ లభిస్తే దుర్గాడ పొట్టి మిర్చికి దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు రావడంతో పాటు రైతులకు స్థిరమైన ఆదాయం, మెరుగైన మార్కెట్ అవకాశాలు కల్పించగలదని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఓపీ కౌంటర్ల వద్ద జాప్యంపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

### జీజీహెచ్‌లో వైద్య సేవలపై ఆరా. -రోగులతో నేరుగా మాట్లాడిన కాకినాడ కలెక్టర్ హరేంధిర ప్రసాద్.

**కాకినాడ జిల్లా (ప్రజా సీమ )**

కాకినాడ ప్రభుత్వాసుపత్రి (జీజీహెచ్)లో ఓపీ కౌంటర్ల వద్ద రోగులు ఎక్కువసేపు నిరీక్షించాల్సి వస్తోందన్న ఫిర్యాదుల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఆసుపత్రి వైద్యాధికారులతో కలిసి యూరాలజీ, జనరల్ మెడిసిన్, పల్మనాలజీ, ఆర్థో, సర్జరీ ఓపీలతో పాటు ఓపీ ల్యాబ్, ఎక్స్‌రే విభాగం, డ్రగ్స్ స్టోరేజ్, ఫార్మసీ డిస్పెన్సరీలను పరిశీలించారు. ప్రతి విభాగంలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, సౌకర్యాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. వివిధ వైద్య సేవల కోసం ఆసుపత్రికి వచ్చిన రోగులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి, ఓపీ నమోదు ప్రక్రియ, వైద్య సేవల నాణ్యత, వేచి ఉండే సమయం, అందుతున్న సౌకర్యాలపై అభిప్రాయాలను తెలుసుకున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వైద్య సేవలను మరింత సమర్థవంతంగా అందించాలని అధికారులకు సూచించినట్లు సమాచారం.





# వాతావరణ మార్పులకు అనుగుణంగా సాగు పద్ధతులు మార్చాలి వ్యవసాయ అధికారి ప్రవీణ్





**పుల్లంపేట ప్రజాసీమ న్యూస్:**

పుల్లంపేట మండలంలోని బోటుమీదపల్లి, బావికాడపల్లి గ్రామంలో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమంలో భాగంగా రైతులకు ఎల్‌నీనో ప్రభావం, దానిని ఎదుర్కొనే ప్రత్యామ్నాయ సాగు విధానాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి ఎస్. ప్రవీణ్ మాట్లాడుతూ, ఖరీఫ్--2026 సీజన్‌లో ఎదురయ్యే ఎల్‌నీనో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు ఇప్పటి నుంచే అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నీటి కొరతను అధిగమించేందుకు ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్, ఏటీఎం మోడల్, ఏ గ్రేడ్ మోడల్ వంటి శాస్త్రీయ పద్ధతులను అనుసరించాలని తెలిపారు. అదేవిధంగా తక్కువ నీటితో సాగు చేయగల పప్పుధాన్యాలు, కూరగాయలు, దుంప పంటలను సాగు చేయడం ద్వారా ఏడాది పొడవునా ఆదాయం పొందడంతో పాటు భూమిలో తేమ నిల్వ, భూసారం పెరుగుతుందని వివరించారు. భూమిని పచ్చదనంతో కప్పి ఉంచడం వల్ల కలుపు నియంత్రణ, సూక్ష్మజీవుల వృద్ధి, నేల ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ఉద్యాన శాఖ సహాయకురాలు పి. సంపూర్ణ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది బుజ్జమ్మ, నరసింహులు, రైతులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్లు రిజిష్టర్లను సక్రమంగా నిర్వహించాలి

### - సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి సూచనలు

**మదనపల్లె (ప్రజా సీమ)**

: పట్టణంలో ఫెయిర్ ప్రైస్ షాప్ 1081036,1033లను సబ్ కలెక్టర్ జిల్లా కళ్యాణి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా స్టాక్ రిజిస్టర్లు,పంపిణీ రిజిస్టర్లు మరియు ఇతర చట్టబద్ధమైన రికార్డుల పరిశీలించారు. అలాగే ఫెయిర్ ప్రైస్ షాప్‌లో అందుబాటులో ఉన్న స్టాక్‌ను భౌతికంగా పరిశీలించి,రికార్డులతో పోల్చడం,లబ్ధిదారులకు పంపిణీ ప్రక్రియను సమీక్షించడం, ఫెయిర్ ప్రైస్ షాప్ పనితీరుపై లబ్ధిదారులతో సంభాషించి,ప్రజల అభిప్రాయాలు మరియు వ్యాఖ్యలను సేకరించడం చేపట్టారు. అనంతరం మండల స్థాయి స్టాక్ పాయింట్ తనిఖీ చేసి,మండల స్థాయి స్టాక్ పాయింట్ రికార్డులు మరియు రిజిస్టర్ల నిర్వహణను తనిఖీ చేయడం,గోదాములో అందుబాటులో ఉన్న స్టాక్‌ను భౌతికంగా పరిశీలించడం స్వీకరించబడుతున్న,నిల్వ చేయబడుతున్న మరియు పంపిణీ చేయబడుతున్న నిత్యావసర వస్తువుల రకాలను సమీక్షించడం,గోదాములోని సరుకుల అమరిక మరియు నిల్వ పద్ధతిని పరిశీలించడం,సరుకుల నిర్వహణ మరియు కార్యాచరణ పద్ధతుల గురించి సమాచారం సేకరించడానికి హమాలీలతో (లోడింగ్అన్‌లోడింగ్ కార్మికులు) సంభాషించడం,కాంట్రాక్టర్ వివరాలను ధృవీకరించడం మరియు లాజిస్టిక్స్,రవాణా ఏర్పాట్లను అంచనా వేశారు. ఈ కార్యక్రమంలో సిఎస్డిటి ఫిరోజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



# సుబ్రమణ్యం స్వామి ఆలయంలో నేటి నుండి ఆడికృత్తిక మహోత్సవం

### - భక్తులు తరలివచ్చి స్వామివారి కృపకు పాత్రులు కావాలి

### - ఆలయ ధర్మకర్తలు రాచపల్లె అనురాధ సుబ్రమణ్యం వెల్లడి

**మదనపల్లె (ప్రజా సీమ) :**



మండలంలోని నిమ్మనపల్లె రోడ్డు నందు వెలసిన వల్లిదేవసేన సమేత సుబ్రహ్మణ్యం స్వామి ఆలయంలో రెండు రోజులపాలు ఆడికృత్తిక మహోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్తలు రాచపల్లె అనురాధ సుబ్రమణ్యం తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం వారు మాట్లాడుతూ ఈ నెల 6వతేదీ గురువారం కావళ్ల పండుగ,7వ తేదీన ఆడికృతిక మహోత్సవ సందర్భంగా వళ్ళిదేవసేన సమేత సుబ్రహ్మణ్యం స్వామివార్లకు వివాహ వేడుకలు జరుగుతాయన్నారు. స్వామివార్లకు ముందుగా కలశ స్థాపన,అర్చనలు,అభిషేకాలతో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించబడుతాయని వారు పేర్కొన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన వితరణ కార్యక్రమం జరుగుతుందన్నారు. అధిక సంఖ్యలో భక్తులు పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు. ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది ఆడికృతిక మహోత్సవానికి బ్రహ్మాండమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని వారు వెల్లడించారు.

## మాతమ్మ తిరణాలకు రూ.2 లక్షల విరాళం అందజేసిన రామిరెడ్డి ధ్వజారెడ్డి

**రైల్వే కోడూరు (ప్రజాసీమ):**

కోడూరు పట్టణ పరిధిలోని అరుంధతివాడ గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ మాతమ్మ తల్లి తిరణాలు ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు జరిగిన ఈ జాతర కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రామిరెడ్డి ధ్వజారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ మాతమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గ్రామ పెద్దలు, ప్రజలు రామిరెడ్డి ధ్వజారెడ్డిని ఘనంగా సన్మానించారు.జాతర నిర్వహణకు తన వంతు సహాయంగా రూ.2,00,000 (రెండు లక్షలు) విరాళాన్ని రామిరెడ్డి ధ్వజారెడ్డి అందజేశారు. ఆయన అందించిన ఆర్థిక సహాయానికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కోడూరు నాగేశ్వరరావు, కోడూరు కాలయ్య, కోడూరు నాగరాజు, కోడూరు ప్రసాద్, చెంగయ్య, పార్టీ సీనియర్ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## కూటమి ప్రభుత్వంతోనే ప్రజలకు సంక్షేమం

**పెనగలూరు (ప్రజా సీమా )**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ బాబు రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఆదేశాలతో పెనగలూరు మండలం కాకర్ల వారి పల్లి గ్రామంలో "రెండేళ్ల అభివృద్ధి - నమ్మకం - సంక్షేమం" కార్యక్రమంలో పెనగలూరు టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు ఎంజర్ల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం రెండేళ్లలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేసిన సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం దశలవారీగా అమలు చేస్తోందని తెలిపారు. 'సూపర్ సిక్స్' హామీల అమలుతో రాష్ట్ర ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వాసం మరింత పెరిగిందన్నారు.సామాజిక భద్రతా పింఛన్లను రూ.4 వేల నుంచి వివిధ కేటగిరీల వారికి రూ.6 వేల, రూ.10 వేల, రూ.15 వేల వరకు పెంచడం ద్వారా వృద్ధులు, దివ్యాంగులు తదితర లబ్ధిదారులకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని పేర్కొన్నారు. 'తల్లికి వందనం' పథకం ద్వారా ఇంట్లో చదువుతున్న ప్రతి విద్యార్థి కోసం తల్లికి ఆర్థిక సహాయం అందిస్తున్నామని, 'దీపం-2' పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని తెలిపారు.అలాగే 'స్త్రీ శక్తి' పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆటో డ్రైవర్లకు వార్షిక ఆర్థిక సాయం, 'అన్నదాత సుఖీభవ' కింద



రైతులకు రూ.20 వేల వరకు పెట్టుబడి సాయం అందిస్తున్నట్లు చెప్పారు. పేదల ఆకలి తీర్చేందుకు రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లను విస్తరిస్తున్నామని, రైతుల హక్కుల పరిరక్షణ కోసం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేసి, రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను అందజేస్తున్నామని వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు ప్రసన్నకుమార్ , పోలిన రామయ్య,మాజీ మండల అధ్యక్షుడు జయరామయ్య నాయుడు, మాజీ సర్పంచ్ పెరుగు చంద్రమౌళి, రైతు సంఘం అధ్యక్షుడు పెరుగు కిష్టయ్య నాయుడు, మరియు పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జగ్గయ్య చెరువులో మున్సిపల్ కార్మికులకు కాలనీ ఏర్పాటు చేయాలి:

### 2023 సిపిఐ ఆమరణ నిరహారదీక్ష హామీలు అమలు చేయాలి

### -సీపీఐ జిల్లా కార్యదర్శి బోడకొండ డిమాండ్

**పిఠాపురం (ప్రజా సీమ )**

పట్టణం జగ్గయ్య చెరువులో ప్రభుత్వ భూములను పరిరక్షించి, అక్కడ ఉన్న ఖాళీ స్థలాలను మున్సిపల్ కార్మికులకు కేటాయించి, కాలనీ ఏర్పాటు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కే. బోడకొండ డిమాండ్ చేశారు. బుధవారం నిర్వహించిన కార్మికుల సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023లో అప్పటి వైసీపీ ప్రభుత్వ హయాంలో జగ్గయ్య చెరువులో భూకబ్జాలు విచ్చలవిడిగా జరుగుతున్నప్పుడు సీపీఐ ఆధ్వర్యంలో ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి అక్రమాలను అడ్డుకున్నామని గుర్తుచేశారు. నాటి దీక్ష సందర్భంగా ఇచ్చిన హామీలను ప్రస్తుత ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరారు.జగ్గయ్య చెరువు స్థలాల వివాదంపై ప్రస్తుత జిల్లా కలెక్టర్ స్పందించి, సర్వే చేయించడాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు.జగ్గయ్య చెరువు భూములు పేద ప్రజల కోసమే కేటాయించబడ్డాయని, కానీ ధనికులు, కబ్జాదారులు చేరి ఒక్కొక్కరి పేరున ఏడు, ఎనిమిది నకిలీ పట్టాలు సృష్టించుకుని ఇళ్లను అద్దెలకు ఇస్తున్నారని ఆరోపించారు. గతంలో పిఠాపురంలో



భూకబ్జాలు జరుగుతుంటే సీపీఐ ఎర్రజెండా పాతి పోరాటాలు చేసి అడ్డుకుందని, కానీ నేడు కబ్జాదారులే తాము కబ్జాలు అరికట్టాలంటూ అధికారులకు ఫిర్యాదులు చేయడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. తక్షణమే అక్రమ కట్టడాలను ఖాళీ చేయించి పేదలకు, మున్సిపల్ కార్మికులకు ఆ స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు సాకా రామకృష్ణ, చెక్కా అప్పలకొండ, ధనాల సతీష్, గూడుపు సత్యవతి, యరంశెట్టి పద్మ, యర్రంశెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## ఉచిత ఐయుఐ,ఐవిఎఫ్ వైద్యశిబిరానికి విశేష స్పందన

### - ప్రముఖ గైనకాలజిస్ట్ చింతంరెడ్డి ఉమాదేవి

**మదనపల్లె (ప్రజా సీమ) :**

పట్టణంలోని సొసైటీ కాలనీ,విజయభారతి పాఠశాల పక్కన గల ఉమాదేవి మెటర్నటీ ఆసుపత్రి డాక్టర్ ఉమాదేవి ఆధ్వర్యంలో డాక్టర్ రవళి (తిరుపతి)చే నిర్వహించిన ఉచిత ఐయుఐ,ఐవిఎఫ్ వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది.ఈ సందర్భంగా ప్రముఖ గైనకాలజిస్ట్ చింతంరెడ్డి ఉమాదేవి మాట్లాడుతూ ఉచిత ఓపి,ఉచిత స్కానింగ్,పురుషులకు వీర్యకణాల పరీక్ష,అదేవిధంగా 50 శాతం రాయితీతో ఐయుఐ,ఐవిఎఫ్ పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు.ముఖ్యంగా ఈ వైద్య శిబిరానికి దీర్ఘకాలంగా సంతానం పొందనివారు,వయస్సు 40 సంవత్సరములు దాటినవారు,ట్యూబ్స్ మూసుకు పోయినవారు,కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకొని మరలా గర్భం కొరకు ప్రయత్నించే వారు,తరుచుగా గర్భస్రావం అయ్యేవారు,పురుషులలో వీర్యకణాల లోపం ఉన్నవారు,సరోగసి కొరకు ప్రయత్నంచేయువారు హాజరై పరీక్షలు చేయించుకున్నారన్నారు.అనంతరం సూచనలు,సలహాలు అందజేయడం జరుగుతుందన్నారు.మున్ముందు మరిన్ని వైద్య శిబిరాలను నిర్వహించి సంతానం లేని వారికి,సంతాన ప్రాప్తిని కలిగించడమే మా లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.






## వరంగల్ జాతీయ మహాసభ విజయవంతానికి గ్రామ కమిటీలు బలోపేతం చేయాలి..

### ఎమ్మార్పీఎస్ అన్నమయ్య జిల్లా ఇన్‌చార్జి కొట్టం సంజీవ్ మాదిగ పిలుపు..

**పీలేరు ప్రజాసీమ:**

ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ అనుబంధ సంఘాల గ్రామ, మండల కమిటీల నూతన నిర్మాణాలను వేగవంతం చేసి, నవంబర్ 9న వరంగల్‌లో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సారథ్యంలో నిర్వహించనున్న జాతీయ మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ అన్నమయ్య జిల్లా ఇన్‌చార్జి కొట్టం సంజీవ్ మాదిగ, కో ఇన్చార్జులు మధు మాదిగ, రవి మాదిగ పిలుపునిచ్చారు.బుధవారం పీలేరు మార్కెట్ యార్డ్ ఆవరణలో పీలేరు నియోజకవర్గ ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ అనుబంధ సంఘాల సమీక్ష సమావేశం నియోజకవర్గ ఇన్‌చార్జి గండికోట వెంకటేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా ఇన్‌చార్జి కొట్టం సంజీవ్ మాదిగ, కో-ఇన్‌చార్జిలు మధు మాదిగ, రవీంద్ర మాదిగ మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో సాగుతున్న ఉద్యమాలు మాదిగ సామాజిక వర్గానికే కాకుండా సమాజంలోని అన్ని పీడిత వర్గాల హక్కులు, సంక్షేమం కోసం కొనసాగాయని తెలిపారు.గ్రామాల స్థాయిలో ఉద్యమాన్ని బలోపేతం చేయాలిఉద్యమ చరిత్ర, సాధించిన విజయాలను గ్రామాల స్థాయిలో ప్రజలకు వివరించడంతో పాటు, ప్రతి గ్రామంలో బలమైన కమిటీలను ఏర్పాటు చేసి సంస్థను మరింత పటిష్టం చేయాలని నాయకులు సూచించారు. వరంగల్ జాతీయ మహాసభను ఘనవిజయం చేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా పీలేరు నియోజకవర్గంలోని పీలేరు, కె.వి.పల్లి, కలకడ, గుర్రంకొండ, వాల్మీకిపురం, కలికిరి మండలాలకు ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ ఇన్‌చార్జిలను నియమించారు.పీలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి గండికోట వెంకటేష్, కో-ఇన్‌చార్జిలు ముల్లంగి రెడ్డప్ప, ముదివేడు శ్రీనివాసులు, అమరాల వెంకటరమణ, వంగళ్ల శ్రీనివాసులు, దొడ్డి వెంకటాచలపతి పర్యవేక్షణలో గ్రామ కమిటీలను బలోపేతం చేయాలని



ఆదేశించారు.సంస్థ నిర్ణయాలను ఎవరైనా అతిక్రమిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవని నాయకులు హెచ్చరించారు.ఈ సమావేశంలో విహెచ్పీఎస్ పీలేరు నియోజకవర్గ అధ్యక్షులు రామమోహన్ రెడ్డి, పీలేరు మండల అధ్యక్షులు మచ్చ వెంకటేష్, ఆరు మండలాల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కలకడ వంగిమల్ల హరినాథ్, వాల్మీకిపురం బాలకృష్ణ, కె.వి పల్లి రాము, పీలేరు రెడ్డి కుమార్, గుర్రంకొండ రెడ్డి ఆంజనేయులు, ఎమ్మెస్పీ సీనియర్ నాయకులు వెంకటరమణ, సంగీతం రవీశ్వర్, హుస్సేనయ్య, రెడ్డప్ప, ఆనంద్, యువసేన రాజేష్, రవీంద్ర, రాజా, రాము, నరేష్, మురళి, రాచపల్లి శ్రీనివాసులు, జగదీష్, కృష్ణ, రామకృష్ణ, మహిళలు పద్మక్క, యశస్విని, సరోజ తదితరులు పాల్గొన్నారు.

## కలకడలో సీఎంఆర్ఎఫ్ నిధులపై ప్రజల్లో గుసగుసలు.

**కలకడ ప్రజా సీమ :**

కలకడ మండలంలో పేద ప్రజల వైద్య అవసరాల కోసం ప్రజాప్రతినిధుల సిఫారసులతో ముఖ్యమంత్రి సహాయ నిధి ( సీఎంఆర్ఎఫ్ ) ద్వారా అర్హులైన లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందుతోంది.అయితే, ఈ ప్రక్రియను ఆసరాగా చేసుకుని కొందరు వ్యక్తులు సీఎంఆర్ఎఫ్ ని తప్పుదోవ పట్టిస్తున్నారని గుసగుసలు స్థానిక ప్రజల్లో వినిపిస్తున్నాయి.ఈ ఆరోపణల్లో ఎంతవరకు వాస్తవం ఉందో సంబంధిత అధికారులు సమగ్రంగా విచారణ నిర్వహించి, అవసరమైతే వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని స్థానికులు కోరుతున్నారు.సీఎంఆర్ఎఫ్ అమలులో పూర్తి పారదర్శకత ఉండాలని, అర్హులైన లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.




## 12 నుంచి జిల్లాలో ఎయిడ్స్ అవగాహన కార్యక్రమాలు

### - సమన్వయంతో పనిచేసి కార్యక్రమాలను విజయవంతం చేయాలి

### - జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మండలి అధికారి డాక్టర్ రాధిక

**మదనపల్లె (ప్రజా సీమ) :**

అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 12వ తేదీ నుంచి అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా ఎయిడ్స్‌పై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మండలి అధికారి డాక్టర్ రాధిక తెలిపారు.సంబంధిత శాఖల అధికారులు,సిబ్బంది పరస్పర సమన్వయంతో పనిచేసి కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆమె సూచించారు.స్థానిక జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయంలో దిశా ఆధ్వర్యంలో ఐసీటీసీ కౌన్సిలర్లు,ఏఆర్టీ కేంద్రాల ప్రతినిధులు,స్వచ్ఛంద సంస్థల (ఎన్‌జీఓ) ప్రతినిధులతో నెలవారీ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ రాధిక మాట్లాడుతూ జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ శివ్ నారాయణ శర్మ ఆదేశాల మేరకు రెండు నెలలపాటు హైరిస్క్ గ్రామాలు,కళాశాలలు మరియు ఇతర ప్రాంతాల్లో ఎయిడ్స్‌పై విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు.ఐసీటీసీ సిబ్బంది,ఎన్‌జీఓలు సమన్వయంతో పనిచేసి ప్రజల్లో అవగాహన కల్పించాలని కోరారు.మిషన్ ఎయిడ్స్ సురక్ష (మాస్) కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఎయిడ్స్ నియంత్రణ చర్యలను ప్రతి స్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.ఆరోగ్య కేంద్రాల్లో హెచ్‌ఐవీ పరీక్షలు,కౌన్సెలింగ్,మందుల సరఫరా



తదితర సేవలు ఎలాంటి అంతరాయం లేకుండా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఉమ్మడి జిల్లాల ఎయిడ్స్ నియంత్రణ క్లస్టర్ ప్రోగ్రామ్ అధికారి వేంపల్లి భాస్కర్ మాట్లాడుతూ ప్రైవేట్ ఆసుపత్రులు ప్రభుత్వ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటిస్తూ సేవలు అందించాలని సూచించారు.ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు అవసరమైన హెచ్‌ఐవీ పరీక్షలు,వైద్య సేవలు సకాలంలో అందేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.ఈ సమావేశంలో డిశా ప్రివెన్షన్ అధికారి ఆనంద్ ,కౌన్సిలర్లు జయకుమార్ ,చంద్ర,ఎన్‌జీఓ ప్రతినిధులు అలావల్లి,పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసీమ

# తల్లిపాలే బిడ్డకు తొలి రక్షణ కవచం

## ఐ సి డి ఎస్ పుల్లంపేటలో ఘనంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు

**పుల్లంపేట ప్రజాసీమ న్యూస్:**

ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా పుల్లంపేట మండల పరిధిలోని కేతరాజుపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్వైజర్ జయలక్ష్మమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గర్భిణులు, బాలింతలు, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ జయలక్ష్మమ్మ మాట్లాడుతూ "తల్లిపాలే బిడ్డకు తొలి టీకా" అని పేర్కొన్నారు. తల్లిపాలు శిశువుకు అవసరమైన అన్ని రకాల పోషకాలను అందించడంతో పాటు రోగనిరోధక శక్తిని పెంపొందిస్తాయని వివరించారు. జన్మించిన వెంటనే తల్లిపాలు పట్టించాలని, ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు. ఏడో నెల నుంచి అనుబంధ ఆహారం ప్రారంభించి, ఏడు నుంచి తొమ్మిది నెలల వరకు రోజుకు మూడు నుంచి నాలుగు సార్లు మృదువైన, పోషకాహారం అందించాలని తల్లులకు సూచించారు. తల్లిపాల ప్రాముఖ్యతపై ప్రతి తల్లి అవగాహన కలిగి ఉండాలని, పిల్లల ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు తల్లిపాలు ఎంతో అవసరమని




తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ సరోజనమ్మ, హెల్పర్ నాగమణిమ్మ, గర్భిణులు, బాలింతలు, సునీత, జ్యోతి, ఈశ్వరమ్మ, శివకుమారి, మౌలాని తదితరులు పాల్గొన్నారు.

# బద్వేల్‌లో టీడీపీ జైత్రయాత్రకు అట్లూరు నుంచే శ్రీకారం









### కామసముద్రంలో మంచూరు సూర్యనారాయణ రెడ్డికి జననీరాజనం

### వైఎస్సార్‌సీపీకి భారీ షాక్

### 100 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరిక

**బద్వేల్ (ప్రజాసీమ)**

బద్వేలు నియోజకవర్గంలో టిడిపి జైత్రయాత్రను టిడిపి ఇన్చార్జ్ సూర్యనారాయణ రెడ్డి సొంత మండలం అట్లూరు నుండి మొదలుపెట్టారు. నియోజకవర్గంలోని అట్లూరు మండలం కామసముద్రం గ్రామంలో నిర్వహించిన "గడప గడపకు కూటమి ప్రభుత్వం" కార్యక్రమం ను ఎంతో విజయవంతంగా ముందుకు సాగుతూ వెళ్తున్న ఆయనకు గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికి జననీరాజనం అందించారు. ఇంటింటికీ వెళ్లిన సూర్యనారాయణ రెడ్డి రాష్ట్ర కూటమి ప్రభుత్వం రెండేళ్లలో అవలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల్లో విశ్వాసం మరింత పెరుగుతోందని ఆయన పేర్కొన్నారు.

**వైసీపీకి షాక్,, 100 కుటుంబాలు టిడిపిలో చేరిక,**

ఇంటింటికి టిడిపి కార్యక్రమంలో భాగంగా బద్వేల్ టిడిపి ఇన్చార్జ్ వైసీపీకి షాక్ ఇచ్చారు. వైఎస్సార్‌సీపీకి చెందిన 100 కుటుంబాలు ఆ పార్టీకి రాజీనామా చేసి మంచూరు సూర్యనారాయణ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరాయి. వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించిన ఆయన, పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు సముచిత గుర్తింపు ఉంటుందని, ప్రజల సేవే పార్టీ ప్రధాన లక్ష్యమని అన్నారు. ఈ సందర్భంగాస్థానిక నాయకులు మాట్లాడుతూ, సూర్యనారాయణ రెడ్డి నాయకత్వంలో అట్లూరు మండలంలో తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవాన్ని తిరిగి సొంతం చేసుకుంటోందని, కామసముద్రం నుంచి ప్రారంభమైన ఈ ఉత్సాహం త్వరలోనే మొత్తం బద్వేల్ నియోజకవర్గాన్ని కమ్మేస్తుందని తెలిపారు. అట్లూరు నుంచే బద్వేల్ నియోజకవర్గంలో టీడీపీ జైత్రయాత్ర ప్రారంభమైందని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, మహిళలు, యువత మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దారి కోసం పీలేరు,రాజీవ్‌నగర్ కాలనీవాసుల ఆందోళన





### రైల్వే ట్రాక్‌పై ఉన్న దారిని మూసివేయొద్దంటూ శాంతియుత నిరసన

### ప్రజాప్రతినిధులతో చర్చించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని స్థానిక నాయకుల హామీ

**పీలేరు ప్రజాసీమ :**

పీలేరు పట్టణంలోని రాజీవ్‌నగర్ కాలనీలో సుమారు 2,000 ఇళ్లలో వేలాది మంది నివాసం ఉంటున్నారు. ఈ కాలనీ ప్రజలు ఆర్టీసీ బస్టాండ్, వారపు సంత, ప్రభుత్వ ఆసుపత్రి తదితర ప్రాంతాలకు వెళ్లేందుకు ఎన్నో ఏళ్లుగా రైల్వే ట్రాక్‌పై ఉన్న దారినే ప్రధాన మార్గంగా ఉపయోగిస్తున్నారు. అయితే ఈరోజు బుధవారం ఆ దారిని రైల్వే శాఖ ఆధ్వర్యంలో మూసివేసే చర్యలు ప్రారంభించడంతో కాలనీవాసులు పెద్ద ఎత్తున శాంతియుత నిరసన చేపట్టారు. ఆ దారి మూసివేస్తే ఆర్టీసీ బస్టాండ్, వారపు సంత, ప్రభుత్వ ఆసుపత్రి వంటి కీలక ప్రాంతాలకు చేరుకోవడానికి రెండు నుంచి మూడు కిలోమీటర్లు అదనంగా చుట్టూ తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ఆలస్యమయ్యే అవకాశం ఉందని, విద్యార్థులు, ఉద్యోగులు, వృద్ధులు, మహిళలు నిత్యం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీకి ప్రత్యామ్నాయంగా సులభమైన దారి లేకపోవడంతో ప్రస్తుతం ఉన్న మార్గాన్ని కొనసాగించాలని వారు కోరారు. దారిని మూసివేస్తున్న రైల్వే కార్మికులను స్థానికులు అడ్డుకునే ప్రయత్నం చేయగా, తాము డివిజనల్ రైల్వే మేనేజర్ (డీఆర్‌ఎం) ఆదేశాల మేరకే ఈ చర్యలు చేపడుతున్నామని రైల్వే అధికారులు తెలిపారు ఈ మార్గంలోని ట్రాక్ పై ప్రమాదాలపై స్థానికుల నుంచే పలుమార్లు ఫిర్యాదులు అందాయని, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని, ప్రమాదాలను నివారించేందుకు డీఆర్‌ఎం ఆదేశాల మేరకు ఈ దారిని మూసివేస్తున్నామని పేర్కొన్నారు. ఈ మార్గంలో ప్రజల రాకపోకల కారణంగా గతంలో అనేక రైలు ప్రమాదాలు జరిగినట్లు, ప్రాణనష్టం చోటుచేసుకున్నట్లు వారు తెలిపారు. అలాగే రైల్వే ట్రాక్‌కు ఆనుకుని ఉన్న రైల్వే భూమిని కొంతమంది ఆక్రమించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ప్రయాణికుల భద్రతతో పాటు రైల్వే ఆస్తుల పరిరక్షణ దృష్ట్యా ఈ దారిని మూసివేస్తున్నామని రైల్వే సిబ్బంది ప్రజలకు వివరించారు. అయితే కాలనీవాసులు మాత్రం తమకు ఈ దారి అత్యంత అవసరమని, ప్రత్యామ్నాయ మార్గం లేదా ఫ్లైఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేసే వరకు దారిని మూసివేయడం సరికాదని పేర్కొంటూ శాంతియుతంగా నిరసన కొనసాగించారు. విషయం తెలుసుకున్న స్థానిక తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు షాజాద్ నాయకులు సీనా, మనీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీటీసీ నాగరాజు నాయక్ తదితరులు వచ్చి కాలనీవాసుల సమస్యను సంబంధిత ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు మరియు రైల్వే అధికారుల దృష్టికి తీసుకెళ్లి శాశ్వత పరిష్కారం కోసం కృషి చేస్తామని ప్రత్యామ్నాయ రహదారి లేదా ఫ్లైఓవర్ బ్రిడ్జి ఏర్పాటుపై సంబంధిత శాఖ అధికారులతో ప్రజాప్రతినిధులతో చర్చించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకునేలా ప్రయత్నిస్తామని నాయకులు హామీ ఇవ్వడంతో కాలనీవాసులు తమ నిరసనను విరమించారు. రాజీవ్ నగర్ కాలనీ వంటి పెద్ద కాలనీలో వేలాది మంది ప్రజలు నివసిస్తున్న నేపథ్యంలో ప్రజల భద్రతను కాపాడుతూ, వారి రాకపోకలకు ఎలాంటి ఆటంకం కలగకుండా శాశ్వత పరిష్కారం చూపాలని కాలనీవాసులు ప్రభుత్వాన్ని, రైల్వే శాఖను కోరుతున్నారు.

# త్రాగునీటితో కటకట లాడుతున్న గిరిజనులు

## మా గోడు ఎవరికీ పట్టదా

**చిట్వేలి ప్రజాసీమ**

త్రాగునీరు ప్రతి ఇంటికి అందించాలన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రతిపాదన ఈ మండలంలో పనిచేయదా అన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో తిరుపతి జిల్లా చిట్వేలి మండల పరిధిలో మార్గోపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న యానాదుల కాలనీలో 20 రోజుల నుండి త్రాగునీరు లేక గిరిజనులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సందర్భంగా బుధవారం ,ఆ కాలనీ వాసులు మాట్లాడుతూ ఊరికి దూరంగా కొండల కింద ఉన్న మా గ్రామాలకు త్రాగునీరు అందించేందుకు కూడా కృషి చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 20 రోజుల నుండి త్రాగునీరు లేక అల్లాడుతున్నామని రైతుల పొలాలలోకి వెళ్లి నీళ్లు తెచ్చుకోవలసిన పరిస్థితి ఏర్పడిందని వెల్లడించారు. మా కాలనీలో ఇప్పుడిప్పుడే గ్రామం అభివృద్ధి చెందుతుంది లేని ఆనందపడేలోపు త్రాగునీరు రూపంలో మమ్మల్ని వేదనకు గురి చేస్తుందని మా వేదన వినే వారే లేరని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ఉన్నత స్థాయి అధికారులు చొరవ చూపు శాశ్వత పరిష్కారం మా కాలనీ పై చూపాలని యానాది కాలనీ వాసులు ఉన్నత స్థాయి అధికారులను వేడుకుంటున్నారు



# సిమెంట్ రోడ్లు వేశారు ముళ్ళపదలు మరిచారు

## పిచ్చి మొక్కల చాటున విష కీటకాలు ఆందోళనలో ప్రజలు

**చిట్వేలి ప్రజా సీమ**

కోట్ల రూపాయల ప్రజాధనంతో ఎక్కడే గాని మట్టి రోడ్డు కనపడకుండా ప్రతి గ్రామంలోనూ సిమెంట్ రోడ్లు ఉండాలన్న లక్ష్యంతో ప్రజాధనాన్ని వెతించి రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసి సిమెంట్ రోడ్ల, నిర్మాణాన్ని చేపట్టింది. కానీ చక చక రోడ్లు వేసారే తప్ప రోడ్డు విరువైపులా ముళ్ళ పొదలు తొలగించ లేదన్న ఆరోపణలు గుప్పుమంటున్నాయి. అది ఎక్కడో కాదు చిట్వేలి పట్టణంలో కొత్త బస్టాండ్ పరిధిలోని ఓ పాఠశాలకు వెళ్లే వీధిలో సిమెంట్ రోడ్డు ఇరువైపులా ముళ్ళపదలు ఉండడంతో రాకపోకలకు చిన్నపిల్లలకు ఇబ్బందికరంగా మారిందని ఆ పరిస్థితిని చూసిన ఆ ప్రాంతంలోని నాయకులే తెలిపే పరిస్థితి ఏర్పడింది. గ్రామపంచాయతీలో విధినిర్వహణలో ఏం జరుగుతుందని ప్రజలు ప్రశ్నించే పరిస్థితి ఏర్పడింది. గ్రామపంచాయతీలను ఉన్నత శిఖరాలకు తీసుకువెళ్లాలన్న ఆ శాఖతో సంబంధించిన మంత్రి అహర్నిశలు కృషి చేస్తుంటే ఇక్కడ మాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టుగా తయారైందని ప్రజలు ఆరోపిస్తున్నారు. వెంటనే ముళ్ళ పొదలను తొలగించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని కొత్త బస్టాండ్ లోని ప్రజలు కోరుతున్నారు.



# ఏపీఎండీసీ కార్మిక సమస్యలు పరిష్కరించండి.

## ఏపీఎం సి యూనియన్ ప్రధాన కార్యదర్శి : పోకూరు మురళి.

**రైల్వే కోడూరు (ప్రజాసీమ )**

తిరుపతి జిల్లా ఓబులవారి మండలం మంగంపేట ఏపీఎంసీ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పోకూరు మురళి అధ్యక్షతన చీఫ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ గోపినాథ్ ద్వారా కార్మిక సమస్యలను పరిష్కరించాలని మేనేజ్మెంట్ మేనేజింగ్ డైరెక్టర్ కోరారు . సంస్థ నందు 18 సంవత్సరాలు అవుట్సోర్సింగ్ కార్మికులుగా పని చేసి 60 సంవత్సరములు నిండిన వారిని ఉద్యోగం నుండి తొలగించడం జరిగింది. ప్రస్తుతం ఏపీఎండిసి సంస్థ లో రిటైర్మెంట్ వయోపరిమితిని 60 సంవత్సరముల నుండి 62 సంవత్సరములకు పెంచడం జరిగినది. 60 సంవత్సరములు నిండి రిటైర్డ్ అయిన ఔట్సోర్సింగ్ కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలి. సంస్థ అభివృద్ధికి ఇళ్లు,భూములు ఇచ్చి పునరావాస అవుట్సోర్సింగ్ కార్మికులుగా పనిచేయు కార్మికులందరికీ ఏపిఎండిసి వారే వేతనాలు చెల్లించాలి. సంస్థ యందు పనిచేస్తూ చనిపోయిన కార్మిక కుటుంబాలు కుటుంబ పెద్దని కోల్పోయి ఆర్థికపరమైన ఇబ్బందులు పడుతున్నారు. మా కుటుంబాలకు వెంటనే న్యాయం చేయాలి. సంస్థలో పనిచేయు అన్ని కార్మిక సమస్యలపైన మేనేజ్మెంట్ వారు కమిటీ నియమించారని ఆ కమిటీ త్వరితగతిన కార్మిక సమస్యలు పరిష్కరించాలని కోరడం జరిగింది. కార్మిక సంఘం నాయకులు గురసాల దినేష్ బత్తలహరి మునిశేఖర్, రామచంద్రయ్య, వాసు, విజయ్ కృష్ణ, బాలు, భాను ప్రకాష్, నాగవరం సాయి, మణికంఠ, నరసింహులు, భవదీష్, విజయ్, రసూల్ పాల్గొన్నారు



ప్రజాసీమ

## తాళ్లపాక మాతృమూర్తి కి నివాళులు అర్పించిన రామిరెడ్డి ధ్వజా రెడ్డి.

రైల్వే కోడూరు( ప్రజా సీమ ):

రైల్వే కోడూరు మండలం రాఘవరాజపురం గ్రామం నందు తాళ్ళపాక చిన్న మాతృమూర్తి ఇటీవల స్వర్గస్తులయ్యారు. ఈ మేరకు సిదమ్మ పెద్దకర్మ కు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ మండల అధ్యక్షులు రామిరెడ్డి ధ్వజా రెడ్డి. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి,ప్రతాప్ రెడ్డి,సర్పంచులు దార్ల చంద్రశేఖర్, గోపి, తీజ రమణ, ఈశ్వర్ రెడ్డి, బాబు రెడ్డి,మాజీ ఎంపిటిసి ఆనంద్ యాదవ్, ఎంపిటిసి మహేశ్వర్ రెడ్డి, కృష్ణ రెడ్డి, ప్రసాద్,బత్తల సుబ్రమణ్యం,షఫీ, మణి, కంభం శ్రీనివాసులు రెడ్డి, బై అనిల్ రెడ్డి, శివాజీ,లక్ష్మీపతి, మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## అసాంఘిక కార్యక్రమాలపై డ్రోన్ చూపు,

రాజంపేట,(ప్రజా సీమ);



రాజంపేట పరిసర ప్రాంతాలైన బోయినపల్లి పై పోలీసులు డేగ కన్ను వేశారు.జిల్లా ఎస్పీ షెల్కే నచికేతన్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు బుధవారం బోయనపల్లి గ్రామం నందు మన్నూరు సీఐ, యస్. లింగప్ప మరియు ఆయన సిబ్బంది డ్రోన్ ను ఎగురవేసి బోయనపల్లి పరిసర ప్రాంతాలు మరియు బోయనపల్లి నందు గల పీజీ హాస్టల్ చుట్టుపక్కల ప్రాంతాలను పరిశీలించారు. అసాశీఘీక కార్యక్రమాల నివారణ మరియు బహిరంగంగా మద్యం తాగడం వంటి కార్యకలాపాలు నివారణకు ప్రతిరోజు డ్రోన్ తో పటిష్టమైన చర్యలు ఉంటాయి అని తెలిపారు.



## ఘనంగా వైఎస్సార్సీపీ ఎస్టీ సెల్ మండలాధ్యక్షుడు కాలనీ చిన్న జన్మదిన వేడుకలు

పీలేరు (ప్రజాసీమ) :

పీలేరు మండల వైఎస్సార్సీపీ ఎస్టీ సెల్ మండలాధ్యక్షుడు కాలనీ చిన్న జన్మదిన వేడుకలు బుధవారం పీలేరు రాజీవ్‌నగర్ కాలనీలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కాలనీ చిన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.వేడుకల్లో భాగంగా బాణాసంచా కాల్చి కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు , పూలమాలలు వేసి శాలువాతో సత్కరించారు.పలువురు నాయకులు మాట్లాడుతూ, ఎస్టీ సెల్ మండలాధ్యక్షుడిగా కాలనీ చిన్న పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని కొనియాడారు.ఆయన ప్రజాసేవలో మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజీవ్‌నగర్ కాలనీకి చెందిన వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు, అభిమానులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించారు.



## పుల్లంపేట బైపాస్‌లో రెండు ఆర్టీసీ బస్సులు ఢీ డేంజర్ జోన్‌గా మారిన జంక్షన్ క్రాస్

పుల్లంపేట ప్రజాసీమ న్యూస్:





పుల్లంపేట బైపాస్‌లోని వైఎస్సార్ విగ్రహం క్రాస్ జంక్షన్ వద్ద సాయంత్రం రెండు ఆర్టీసీ బస్సులు ఢీకొన్నాయి. పుల్లంపేట గ్రామంలోకి వెళ్లేందుకు వేగం తగ్గించిన రాజంపేట డిపో ఏపీఎస్ఆర్టీసీ బస్సును, తిరుపతి--నిజామాబాద్ తెలంగాణ ఆర్టీసీ బస్సు వెనుక నుంచి ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో రెండు బస్సులు స్వల్పంగా దెబ్బతిన్నప్పటికీ, ప్రయాణికులకు ఎలాంటి గాయాలు కాకపోవడంతో భారీ ప్రమాదం తప్పింది.ఈ క్రాస్ జంక్షన్‌లో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్పీడ్ బ్రేకర్లు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని, ప్రమాదాలు నివారించేందుకు అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# మిషన్ వాత్సల్య లబ్ధిదారులకు అండగా కేటీసీ సంస్థ: 20,000 ఆర్థిక సాయం,





### ఇద్దరికి ఉద్యోగ అవకాశాలు

పిఠాపురం (ప్రజా సీమ)

మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో 'మిషన్ వాత్సల్య' పథకం ద్వారా అనాథలు, పాక్షిక అనాథలు, హెచ్ఐవి బాధిత కుటుంబాలకు ప్రభుత్వం నెలకు ?4,000 ఆర్థిక సహాయం అందిస్తోంది. ఇందులో భాగంగా పిఠాపురం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో బుధవారం లబ్ధిదారులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి (డిసిపిఓ ) సిహెచ్. వెంకట్రావ్ లబ్ధిదారుల కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామానికి చెందిన ఇద్దరు లబ్ధిదారుల దీనమైన కుటుంబ పరిస్థితులు ఆయనను తీవ్రంగా చలింపజేశాయి.వెంటనే స్పందించిన కేటీసీ అధినేత:బాధిత కుటుంబాల పరిస్థితిని కాకినాడ జిల్లా సామర్లకోట మండలం ఉండూరులోని 'కింగ్‌డమ్ ట్రాన్స్‌ఫార్మేషన్ సెంటర్' (కె టి సి ) వ్యవస్థాపకులు శ్రీ ప్రవీణ్ చక్రవర్తి దృష్టికి జిల్లా బాలల పరిరక్షణ అధికారి తీసుకెళ్లారు. దీనిపై వెంటనే స్పందించిన ప్రవీణ్ చక్రవర్తి మానవత్వాన్ని చాటుకున్నారు. ఆ రెండు కుటుంబాలకు తక్షణ సహాయంగా ?10,000 చొప్పున మొత్తం ?20,000 ఆర్థిక సాయాన్ని అందజేశారు.ఆర్థిక సాయంతోనే ఆగకుండా ఆ కుటుంబాలకు శాశ్వత జీవనోపాధి కల్పించేందుకు ఆయన ముందుకు వచ్చారు. కేటీసీ పాఠశాలలో ఒకరికి కేర్ టేకర్ గా, మరొకరికి హాస్టల్ సూపర్వైజర్ గా ఉద్యోగ అవకాశాలు కల్పించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ చక్రవర్తి మాట్లాడుతూ.. తమ విద్యాసంస్థలో అనాథలు, పాక్షిక అనాథలకు ఉచిత వసతితో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, అవసరమున్న పిల్లలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.విపత్కర పరిస్థితుల్లో ఉన్న కుటుంబాలకు అడిగిన వెంటనే ఉదారంగా సహాయం అందించి, ఎన్నో కుటుంబాల చిరునవ్వుకు కారణమవుతున్న కేటీసీ సంస్థ అధినేత ప్రవీణ్ చక్రవర్తికి జిల్లా బాలల పరిరక్షణ అధికారి సిహెచ్. వెంకట్రావ్, పిఠాపురం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ శ్రీమతి మోకా శ్రీకళ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ బి. దుర్గారాణి, ఐసిడిఎస్ సూపర్వైజర్ మనసా దేవి తదితరులు పాల్గొన్నారు.

# పట్టపగలే వెలుగుతున్న వీధిలైట్లు.. రాత్రి వేళల్లో అంధకారం!





### అధికారుల నిర్లక్ష్యంపై గొల్లప్రోలు వివిధ ఏరియాఈబీసీ కాలనీవాసుల తీవ్ర ఆగ్రహం!

కాకినాడ జిల్లా (ప్రజా సీమ )

గొల్లప్రోలు పట్టణంలోని ఈబీసీ కాలనీలో వీధిలైట్ల నిర్వహణ అత్యంత దారుణంగా తయారైంది. పట్టపగలు సూర్యుడు మండుతున్న సమయంలో వీధిలైట్లు వెలుగుతూ విద్యుత్ వృథా అవుతుంటే.. సాయంత్రం ఆరు దాటి చీకటి పడితే మాత్రం కాలనీ మొత్తం అంధకారంలో మునిగిపోతోంది. అధికారుల నిర్లక్ష్యానికి ఈ దుస్థితి పట్టిందని స్థానికులు నిప్పులు చెరుగుతున్నారు.చీకటి పడితే చాలు కాలనీ రోడ్లు భయానకంగా మారుతున్నాయి. కనీసం నడవడానికి కూడా వీల్లేని చీకట్లలో మహిళలు, వృద్ధులు, చిన్నపిల్లలు రాకపోకలు సాగిస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. . ఏదైనా జరుగుతే అధికారులు స్పందిస్తారా అని కాలనీవాసులు సూటిగా ప్రశ్నిస్తున్నారు.ఈ సమస్యపై సంబంధిత అధికారులకు స్థానికులు అనేకసార్లు మొరపెట్టుకున్నారు. అయినా అధికారులలో ఎలాంటి చలనం లేదు. అని నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడంలో విఫలమయ్యారని పన్నుల వసూళ్లలో ఉన్న శ్రద్ధ.. కనీస సౌకర్యాలపై లేదా?ఈ సమస్యపై సంబంధిత మున్సిపల్, విద్యుత్ అధికారులకు స్థానికులు అనేకసార్లు చెప్పి అలసిపోయారని అయినా అధికారులలో ఎలాంటి చలనం లేదు. "నిమ్మకు నీరెత్తినట్లు" వ్యవహరిస్తూ, కంటితుడుపు చర్యలతో కాలయాపన చేస్తున్నారే తప్ప, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడంలో పూర్తిగా విఫలమయ్యారని .ఒక్క వీధిలైట్ పాడైతే.. దాన్ని బాగు చేయించుకోవడానికి సామాన్య ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సి రావడం పాలకుల నిర్వేదానికి అద్దం పడుతోంది దని "మా రెక్కాడితే గాని డొక్కాడని బతుకులు.. మా పనులు పాడు చేసుకుని ఆఫీసుల చుట్టూ తిరిగే ఓపిక మాకు లేదు. అని పన్నులు మాత్రం సమయానికి ముక్కుపిండి వసూలు చేసే అధికారులు.. కనీస సౌకర్యాలు కల్పించడంలో ఎందుకు ఇంత నిర్లక్ష్యంగా ఉన్నారు?" అని స్థానికులు తీవ్ర ఆగ్రహం, వ్యక్తం చేస్తున్నారు.ఈబీసీ కాలనీలో నెలకొన్న వీధిలైట్ల నిర్వహణ లోపాలను తక్షణమే సరిచేయాలి. సాయంత్రం నుంచి ఉదయం వరకు లైట్లు సక్రమంగా వెలిగేలా యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలి. కాలనీ వివిధ ఏరియా ప్రజలు కోరుతున్నారు

# హిరోషిమా ఘోర కలికి 81ఏండ్లు

## -ప్రపంచాన్ని దిగ్భ్రాంతిలో ముంచేసిన తీరని విషాదం

(ప్రజా సీమ )

హిరోషిమా, నాగసాకిలపై అణ్వస్త్ర దాడులు జరిగి నేటికి (ఆగష్టు 6, 2026) 81ఏండ్లు. ప్రపంచాన్ని దిగ్భ్రాంతిలో ముంచేసిన తీరని విషాదం. జపాన్లో 1945 ఆగస్ట్ లో జరిగిన అణు బాంబు పేలుళ్లతో హిరోషిమాలో లక్షా 40వేల మంది, నాగసాకిలో 74వేల మందిని బలి తీసుకున్న ఉదంతం. ప్రపంచంలోనే తొలి అణు బాంబు దాడిగా పేరొందిన ఈ దాడుల ధాటికి విలవిల్లాడిన జపాన్ శత్రు దేశాలకు లొంగిపోవడంతో 1945 ఆగస్ట్ 14న రెండో ప్రపంచ యుద్ధం ముగిసింది. జపాన్ దేశానికి చెందిన చారిత్రక పట్టణాల్లో హిరోషిమా ఒకటి. జపాన్‌లోని అతిపెద్ద ద్వీపమైన హోంషులో ఉంది. రెండవ ప్రపంచ యుద్ధం చివరిలో అనగా.. 1945 సంవత్సరం ఆగస్టు 6వ తేదీన అగ్రదేశం అమెరికా జపాన్‌పై యురేనియం-235తో తయారు చేసిన "లిటిల్ బాయ్" అణుబాంబు దాడి జరిపింది. ఈ దాడి జరిగిన క్షణాల్లోనే హిరోషిమా నగరం భస్మీపటలమైంది. ప్రపంచంలో మొట్టమొదటిసారిగా అణుబాంబు దాడికి గురైన నగరం కూడా ఇదే. ఆ తర్వాత అదే ఏడాది, అదే నెల 9వ తేదీన నాగసాకిపై అమెరికా రెండో అణు బాంబు ప్లూటోనియంతో తయారుచేసిప "ఫ్యాట్ మ్యాన్" అనే అత్యంత పవర్ఫుల్ బాంబును ప్రయోగించి ఆ ప్రాంతాన్ని సర్వనాశనం చేసింది.ండో ప్రపంచ యుద్ధంలో చుగోకు ప్రాంత సైన్యపు ప్రధాన స్థావరం హిరోషిమా నగరం కావడం విశేషం. సైన్యానికి సరఫరా చేసే అనేక ఆయుధ డిపోలు ఈ నగరంలో ఉండేవి. అందుకే ఈ నగరంపై అమెరికా కన్నుపడింది.ఫలితంగానే అమెరికా 1945, ఆగస్టు 6వ తేదీన ఉదయం గం.8.15 నిమిషాలకు బి-29 అనే బాంబర్ విమానం ద్వారా అణుబాంబును హిరోషిమాపై జారవిడిచింది. ఇలా మొదటిసారిగా అణుబాంబు ద్వారా ధ్వంసం చేయబడ్డ తొలి నగరంగా హిరోషిమా ప్రపంచ చరిత్ర పుటలకెక్కింది. అణుబాంబు దాడి జరిగిన కొన్ని క్షణాల్లోనే 70 వేల మందికి పైగా మరణించగా, అణుధూళి వల్ల మరో 90 వేల నుంచి లక్షా 40 వేల మంది మరణించినట్లు గణాంకాలు చెపుతున్నాయి.
నాటి దాడికి హిరోషిమాలోని భవనాల్లో సుమారు 69 శాతం నేలమట్టమయ్యాయి. అంతేకాదు 1942లో 4,19,182గా ఉన్న నగర జనాభా అణు దాడితో 1,37,197కు



చేరిందంటే దాడి ప్రభావం ఎంత తీవ్రమైనదో అర్థం చేసుకోవచ్చు. నేటికి ఈ సంఘటన జరిగి సరిగ్గా 81సంవత్సరాలు. 1955 నాటికి పూర్తిగా కోలుకున్న ఈ నగరం.. అంచెలంచెలుగా అభివృద్ధి చెందింది.

Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma